ప్రజాస్వామ్య చెట్టుకు పట్టుకుంది తెగులు
ఆకులన్ని ఎండుతుంటే
ఆందోళన దిగులు.
దీనంగా కుములుతుంది
దేశమంతా స్వేచ్ఛ పక్షి
చెదిరిపోయి బెదురుతున్న
చైతన్యమే నేడు సాక్షి

చురక

-వేల్పుల నారాయణ
9440433475

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై వరుస దాడులు

-హౌతీ రెబల్స్ కు అమెరికా సహా 12 దేశాలు సీరియస్ వార్నింగ్

న్యూ డిల్లీ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎర్ర సముద్రం లో వాణిజ్య నౌకలపై వరుస దాడులు చేస్తున్న హౌతీ రెబల్స్ కు అమెరికా సహా 12 దేశాలు సీరియస్ వార్నింగ్ ఇచ్చాయి. దాడులు తక్షణమే ఆపకుంటే తమ మిలటరీకి పని చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ఈ మేరకు 12 దేశాలు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి.అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యూకే దేశాలు ఈ ప్రకటనపై సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ప్రతిస్పందనగా గతేడాది డిసెంబర్ 19 నుంచి ఇప్పటి వరకు హౌతీ రెబల్స్ ఎర్రసముద్రంలో 23 సరకు రవాణా నౌకలపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 12 దేశాలు సీరియస్ వార్నింగ్ ఇచ్చాయి.

హైదరాబాద్ శుక్రవారం 5-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:120 పేజీలు:6 వెల: రూ.1/-

ఈనెల 6 వ తేదీన ప్రజాపాలన దరఖాస్తుల చివరి తేది

-ఈనెల 17 వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి
-దరఖాస్తుదారుల నమోదులో ఆధార్ నెంబర్, వైట్ రేషన్ కార్డులు ప్రామాణికం
-ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించబడును
-దరఖాస్తు ఇవ్వని వారు, మరోసారి తిరిగి దారఖాస్తులు అందచేయవచ్చు
-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

హైదరాబాద్, జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఈనెల 17 వతేదీ వరకు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన నిర్వహణ, దారఖాస్తుల డాటా ఎంట్రీ లపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయితీలు, మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్లను సి.ఎస్ అభినందించారు. ఈనెల 6 వ తేదీన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల రెవిన్యూ అధికారులు, మండల డెవలప్ మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగాను జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రెయినీ అఫ్ ట్రైనర్ (ఠా) లకు 4 వ తేదీన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ ఠా లు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5 వ తేదీన శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈనెల 5 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్భంగా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్ నెంబర్, వైట్ రేషన్ కార్డు లను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగాను, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డీ.టి.పి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని, అవసరమైతే ప్రయివేటు ఆపరేటర్లను హైర్ చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. నిన్నటి వరకు దాదాపు 57 లక్షల దారఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు, మరోసారి తిరిగి దారఖాస్తులు అందచేయవచ్చని తెలియ చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్,పంచాయితీ రాజ్ కమిషనర్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం

-రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అద్దె బస్సులు

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అద్దె బస్సుఓనర్లతో చర్చలుసఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జ నార్తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారం రోజుల్లో అద్దె బస్సు ఓనర్ల సమస్యలు పరిష్కారం చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు.రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా స్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని నజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అద్దె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడుపమని స్పష్టం చేశారు.

ఈ నెల 9న రాజ్యసభ ప్రివిలేజెస్ కమిటీ సమావేశం

11 మంది ఎంపీల సస్పెన్షన్‌కు సంబంధించిన అంశాలపై కమిటీ నిర్ణయం

న్యూ డిల్లీ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాజ్యసభ ప్రివిలేజెస్ కమిటీ తదుపరి సమావేశం ఈ నెల 9న డాక్టర్ హరివంశ్ అధ్యక్షతన జరుగనున్నది. ఇటీవల ముగిసిన శీతాకాల సమావేశాల్లో 11 మంది ఎంపీల సస్పెన్షన్‌కు సంబంధించిన కేసుతో సహా పలు అంశాలపై కమిటీ నిర్ణయం తీసుకోనున్నది. శీతాకాల సమావేశాల్లోనే 46 మంది సభ్యులను రాజ్యసభ నుంచి కూడా సస్పెండ్ చేయడం తెలిసిందే.ఇందులో 11 మందిపై సభ ప్రివిలేజ్ కమిటీకి పంపారు. ఈ కమిటీకి డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నేతృత్వం వహించనున్నారు. సస్పెన్షన్ వ్యవహారంపై రాజ్యసభ కమిటీ సమావేశం ఇంకా పెండింగ్‌లో ఉంది. ప్రివిలేజెస్ కమిటీ నివేదిక వచ్చే వరకు ప్రతిపక్ష పార్టీ ఎంపీలు జేబీ మాథర్ హిషామ్, హనుమంతయ్య, నీరజ్ డాంగి, రాజమణి పటేల్, కుమార్ కేత్కర్, జీసీ చంద్రశేఖర్, బినోయ్ విశ్వం, సందోష్ కుమార్, ఎం మహమ్మద్ అబ్దుల్లా జాన్ బ్రిట్టాస్, ఏఏ రహీమ్ సస్పెండ్ అయ్యారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

న్యూఢిల్లీ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం షర్మిల మాటాడుతూ.. వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి కాంగ్రెస్‌లో వైటీపీ ఒక భాగమని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. దేశంలో అన్ని వర్గాలను న్యాయం చేసే పార్టీ అని వెల్లడించారు.వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్ కోసమే పనిచేశారని చెప్పారు. మా నాన్న అడుగు జాడల్లోనే నడుస్తున్నాని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటం తన తండ్రి కల అన్నారు. రాహుల్ జోడో యాత్ర వల్ల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందని చెప్పారు. జోడో యాత్ర ప్రజలతోపాటు తనలో కూడా విశ్వాసాన్ని నింపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఎన్నికల్లో పోటీ చేయలేదని స్పష్టం చేశారు.

జనవరి 6వ మరియు 7వ తేదీలలో డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ /ఇన్స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ యొక్క అఖిల భారత సమావేశంలో పాలుపంచుకోనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2024 వ సంవత్సరం జనవరి 6 వ, 7వ తేదీల లో జయ్‌పుర్ లోని రాజస్థాన్ ఇంటర్‌నేశనల్ సెంటర్ లో జరగనున్న డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ / ఇన్స్‌పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ యొక్క అఖిల భారత సమావేశం 2023 లో పాలుపంచుకోనున్నారు.

జనవరి 5 వ తేదీ నాడే ప్రారంభం కానున్న మొత్తం మూడు రోజుల సమావేశం లో సైబర్ క్రైమ్, పోలీసు వ్యవస్థ లో సాంకేతిక విజ్ఞానం, ఉగ్రవాద నిరోధం లో ఎదురవుతున్న సవాళ్ళు, వామపక్ష తీవ్రవాదం, జైళ్ళ సంస్కరణ లు మొదలైన అంశాలు సహా పోలీసు వ్యవస్థ కు మరియు అంతర్గత భద్రత కు సంబంధించిన అనేక అంశాల పైన చర్చించడం జరుగుతుంది. క్రొత్త అపరాధ చట్టాల అమలు కు మార్గసూచీ ని రూపొందించడం పై చర్చోపచర్చలు జరపాలి అనేది ఈ సమావేశం యొక్క మరొక కీలకమైనటువంటి కార్యక్రమం గా ఉండబోతోంది. దీనికి తోడు, ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), డీప్ ఫేక్ తదితర సరిక్రొత్త సాంకేతిక పరిజ్ఞ?నాల ల వల్ల ఎదురవుతున్న సవాళ్ళ ను దృష్టి లో పెట్టుకొని పోలీసు వ్యవస్థ కు మరియు భద్రత విభాగానికి రాబోయే కాలం కోసంఅనుసరించదగ్గ కార్యాచరణ సంబంధి రూపురేఖల ను నిర్దేశించడం అనేటటువంటి అంశం పైన కూడాను సమావేశం లో చర్చోపచర్చలు జరుగనున్నాయి. ప్రధాన మంత్రి కి ప్రతి సంవత్సరం లో నివేదించేటటువంటి స్పష్టమైన కార్యాచరణ సంబంధి అంశాల ను గుర్తించడానికి మరియు వాటి విషయం లో పురోతి ని పర్యవేక్షించడానికి ఈ సమావేశం ఒక అవకాశాన్ని అందించనుంది.

గుర్తించిన అంశాల విషయం లో జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల కు చెందిన పోలీసు అధికారులు మరియు నిఘా విభాగం అధికారులు విస్తృత చర్చోపచర్చలు జరిపిన మీదట తుది విడత గా ఈ సమావేశం ఏర్పాటయింది. ప్రతి ఒక్క విభాగం లో రాష్ట్రాల నుండి/ కేంద్ర పాలిత ప్రాంతాల నుండి అత్యుత్తమమైన అభ్యాసాల ను ఈ సమావేశం లో నివేదించడం జరుగుతుంది. తద్వారా అత్యుత్తమ అభ్యాసాల ను రాష్ట్రాలు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రం నేర్చుకొనేందుకు వీలు కలుగుతుంది.

ప్రధాన మంత్రి 2014 వ సంవత్సరం మొదలుకొని డిజిపి సమావేశం పట్ల ఎంతో ఆసక్తి ని కనబరచారు. ఇదివరకటి ప్రధానులు ప్రతీకాత్మకం గా ఈ సమావేశాల కు హాజరు కాగా, ఆ పద్ధతి కి భిన్నం గా ప్రస్తుత ప్రధాన మంత్రి సమావేశం లో అన్ని ప్రధాన సదస్సుల లో స్వయం గా పాలుపంచుకొంటున్నారు. సమావేశం దృష్టి కి తీసుకు వచ్చిన అన్ని విషయాల ను ప్రధాన మంత్రి ఓపిక గా ఆలకించడం ఒక్కటే కాకుండా స్వేచ్ఛాయుక్తమైన మరియు లాంఛనప్రాయం కానటువంటి చర్చల ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ విధం గా చేయడం వల్ల క్రొత్త క్రొత్త ఆలోచన లు తెర మీద కు వచ్చేందుకు వీలు కలుగుతోంది. అల్పాహార వేళ లో, భోజన వేళ లో మరియు రాత్రిపూట భోజనం వేళలో నిర్దిష్ట అంశాల పైన అరమరికల కు తావు ఉండనటువంటి చర్చలు ఈ సంవత్సరం సమావేశం లో చోటు చేసుకోవాలని కూడా సంకల్పించడమైంది. ఇది పోలీసు విభాగం లో సీనియర్ అధికారుల కు వారి వారి ఆలోచనల ను వెల్లడి చేయడానికి మరియు పోలీసు విధులు, ఇంకా అంతర్గత భద్రతల కు సంబంధించి వారి వారి సిఫారసుల ను సమర్పించడాని కి ఒక అవకాశాన్ని ఇవ్వబోతోంది.

ప్రధాన మంత్రి 2014 వ సంవత్సరం మొదలుకొని దేశవ్యాప్తం గా డిజిపి సమావేశాల ను ప్రతి ఏటా నిర్వహించడాన్ని సైతం ప్రోత్సహించారు. ఈ సమావేశాన్ని 2014 వ సంవత్సరం లో గువాహాటీ లో; 2015 లో రణ్ ఆఫ్ కచ్ లోని ధోర్ డో లో; 2016 లో హైదరాబాద్ లోని నేశనల్ పోలీస్ అకెడమి లో; 2017 లో టేకన్‌పుర్ లోని బిఎస్ఎఫ్ అకెడమి లో; 2018 లో కేవడియా లో; 2019 లో పుణె లోని ఐఐఎస్ఇఆర్ లో; 2021 లో లఖ్‌నవూ లోని పోలీసు ప్రధాన కేంద్రం లో; మరి అలాగే 2023 వ సంవత్సరం లో దిల్లీ లోని పూసా లో గల నేశనల్ ఎగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సంప్రదాయాని కి కొనసాగింపు గా తాజా సమావేశాన్ని ఈ సంవత్సరం లో జయ్ పుర్ లో నిర్వహించడం జరుగుతున్నది.

ఈ సమావేశాల లో కేంద్ర హోం శాఖ మంత్రి, జాతీయ భద్రత విషయాల సలహాదారు, దేశీయ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, కేబినెట్ సెక్రట్రీ, భారత ప్రభుత్వం లో సీనియర్ అధికారులు, రాష్ట్రాల /కేంద్ర పాలిత ప్రాంతాల డిజిపి లు, కేంద్రీయ సాయుధ పోలీసు బలగాల మరియు కేంద్రీయ పోలీసు సంస్థ ప్రధానాధికారులు, తదితరులు పాలుపంచుకోనున్నారు.

తెలంగాణలో ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

-ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ..
నామినేషన్ల స్వీకరణ
- 29న ఎన్నికల పోలింగ్ ..
ఫిబ్రవరి 1న ఫలితాలు

న్యూ డిల్లీ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలోని రెండు ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది.అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే మరో నాలుగు ప్రత్యేక రైళ్ళు

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే మరో నాలుగు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సికింద్రాబాద్ -కాకినాడ టౌన్, హైదరాబాద్ డెక్కన్ -కాకినాడ టౌన్ మధ్య నాలుగు రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఆయా రైళ్లను ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరింది. ఆయా రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని పేర్కొంది. సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ (07021) రైలు.. ఈ నెల 11న రాత్రి 9 గంటలకు సికింద్రాబాద్ బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8గంటలకు కాకినాడకు చేరుతుంది.కాకినాడ టౌన్ - సికింద్రాబాద్ (07022) రైలు 12న అందుబాటులో ఉండనున్నది. కాకినాడలో సాయంత్రం 5.40 గంటలకు బయలుదేరి.. మరుసటిరోజు ఉదయం 5.55 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుతుంది. హైదరాబాద్ - కాకినాడ టౌన్ (07023) రైలు 12న నడువనుండగా.. నాంపల్లిలో సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.10గంటలకు కాకినాడకు చేరుకుంటుంది. కాకినాడటౌన్ - హైదరాబాద్ (07024) రైలు 13న పరుగులు తీయనున్నది. రైలు రాత్రి 10గంటలకు కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.30గంటలకు నాంపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుందని పేర్కొంది.సికింద్రాబాద్ కాకినాడ టౌన్ రైళ్లు జనగామ, కాజీపేట్, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట జంక్షన్ రైల్వేస్టేషన్లలో ఆగుతాయని చెప్పింది. ఇక హైదరాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ జంక్షన్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు జంక్షన్, విజయవాడ జంక్షన్, గుడివాడ జంక్షన్, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట జంక్షన్లలో ఆగుతాయని వివరించింది.

పారదర్శకమైన పాలన అందిస్తాం : మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్, జనవరి 4: ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల మేరకు పారదర్శకమైన పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

ఇందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలు హర్షించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు.

గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల నముదాయంలో ఎమ్మెల్యేలు కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, గూరటి వెంకన్న, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీ చైర్మన్ శాంత కుమారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

అలాగే పాలమూరు -రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జనవరి 31 లోగా గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉచిత విద్యుత్ పథకం కొనసాగిస్తాం -మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 4: రజక, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సెలూన్, లాండ్రీ, ధోబీఘాట్‌లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరని చెప్పారు. ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్‌లు, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక శాఖ బడ్జెట్‌ను విడుదల చేయాలని ఈ మేరకు మంత్రి కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామినిచ్చారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

తెలంగాణ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి తొలగిన అడ్డంకి..

హైదరాబాద్, జనవరి 4: తెలంగాణలో కానిస్టేబుళ్ల నియామకం పై హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది.

దీంతో 15,640 కానిస్టే బుల్ పోస్టులకు మార్గం సుగమ మయ్యింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ప్రశ్నాపత్రంలో నాలుగు ప్రశ్నలకు మార్కులు కలపాలని గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ను వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సెలెక్ట్ అయిన కానిస్టేబుల్ అభ్యర్థులు డివిజన్ బెంచ్ లో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్ ప్రశ్నల తప్పిదాలపై స్వతంత్ర నిపుణుల కమిటీ నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

క్రీడలతో ఉద్యోగులకు మానసిక ఉల్లాసం : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 4: నిత్యం విధి నిర్వహణలో కష్టించే ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ స్పోర్ట్స్‌మీట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్జీవో సంఘం పాత్ర మరువలేనిదని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటయిన టీఎన్జీవో సంఘం 77 వసంతాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. నిత్యం ప్రతి ఉద్యోగి వ్యాయామం చేయడంతో పాటు క్రీడలలో పాల్గొనడం శారీరకదారుఢ్యాన్ని పెంచుతుందని వివరించారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 9వ నాకౌట్ మ్యాచ్‌లకు ఈ యేడాది యెట్టం సదానంద్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ పేరిట నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ నెల 10,11వ తేదీలల్లో లాల్ బహదూర్ స్టేడియంలో సెమి ఫైనల్,ఫైనల్ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ క్రికెట్ ఆడి ఉద్యోగులను ఉత్సాహపరిచారు.

పక్షులు హరిత క్షేత్రాల మిత్రులు

(05 డిసెంబరు "జాతీయ పక్షుల దినోత్సవం" సందర్భంగా)

పక్షులు హరిత వనాల అందాలను ఇనుమడింపజేసే జీవులు. భూగోళానికి వరాలుగా బహుకరించబడిన పక్షి జాతులు ఆకాశాన ఎగురుతూ, అందాల వెలుగులు చిమ్ముతూ, చిలుకపలుకులతో సరాగాలు చేస్తూ చూపరులకు ఆనంద విందులు వడ్డిస్తాయి. పక్షులను చూసిన వేళ మనసు మురిసిపోతూ మానవాళికి మానసిక ప్రశాంతతను బహుకరిస్తాయి. గాల్లో ఎగిరినా, చెట్టుపై వాలినా, సుస్వర కిలకిలారావాలు చేసినా, సప్తవర్ణ సౌందర్యాల ఈకలను ప్రదర్శించినా చూపరులకు మహాద్భుత మానసిక ఆరోగ్య అనుభవాలను అందిస్తాయి. పర్యావరణ సమతుల్యత సాధనలో పక్షుల పాత్ర మరువలేనిది. అందమైన పక్షి జాతిని కాపాడుకోవడం, వాటి ప్రాధాన్యాన్ని అవగాహన కల్పించడం, అంతరించే పక్షి జాతులను కాపాడకపోవడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 05 జనవరిన 'జాతీయ పక్షుల దినోత్సవం' నిర్వహించుకునే ఆనవాయితీ ఉన్నది.

పక్షిజాతుల ప్రాధాన్యం:

పక్షులు ప్రకృతి దేవత ప్రసాదించిన జీవరాశులు. పక్షుల రంగురంగుల ఈకలు, సాదు పక్షులు, మాంసం కోసం పక్షి జాతులు, ప్రకృతికి అందాలు అద్దడం, పక్షులు గింజలను తిని రెట్ట వేయడం ద్వారా మొక్కలు మొలవడం, పుష్ప పుష్పాడి ఫలదీకరణానికి తోడ్పడడం,పక్షి రెట్టతో నేల నాణ్యతను పెంచడం, పంట తెగుళ్లను కట్టడి చేయడం, ప్రమాదకర క్రిమికీటకాలను తినడం, పర్యావరణ జీవవ్యవస్థకు దోహదపడడం, చిత్తడి నేలలను కాపాడడం, మానవాళికి ఆహ్లాదాన్ని అందించడం, పర్యావరణ పరిరక్షణకు దోహదకారులుగా పక్షులు మానవాళికి ఉపయోగపడుతున్నాయి. అమెరికన్ పక్షి ప్రేమికుల సంఘం 'ఏవియన్ వెల్ఫేర్ కోహలిషన్' చొరవతో 2002 నుంచి 05 జనవరిన "జాతీయ పక్షుల దినోత్సవం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 జాతుల పక్షులు భూగోళాన్ని సుసంపన్న చేస్తున్నాయి.

పక్షిజాతులు అంతరించడానికి కారణాలు:

ఈ శతాబ్దంలో దాదాపు 1200 పక్షి జాతులు అంతరించే దశలో ఉన్నాయని అంచనా వేస్తున్నారు. పక్షుల అక్రమ వేట, రవాణా, మాంసం కోసం వన పక్షులను అక్రమంగా చంపేయడం లాంటి అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి జాతీయ పక్షుల దినం వేదికలను వినియోగిస్తున్నారు. అడవుల నరికివేత, పక్షి గుడ్లను దొంగిలించడం, అక్రమ రవాణా, హరిత సంపదలో తరుగుదల, ఆహార/ నీటి కొరత లాంటి పలు సమస్యలు పక్షుల మనుగడను ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మకాస్, ఈగిల్స్, బాడ్జర్స్, ఆస్ట్రిచ్, మాట్లాడే రామచిలుకలు లాంటి అరుదైన అందాల సప్తవర్ణ పక్షులకు మార్కెట్‌లో అధిక గిరాకీ ఉండడంతో అక్రమార్కులు పక్షులను అక్రమ రవాణా చేయడానికి తెర వెనుక చీకటి వ్యాపారానికి ద్వారాలు తెరుస్తున్నారు. పక్షిజాతుల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ మానవాళి ప్రతి ఏట మే నెల రెండవ శనివారం రోజున 'అంతర్జాతీయ వలస పక్షుల దినం' పాటించుట జరుగుతోంది. ప్రతికూల వాతావరణ మార్పులు పక్షుల ఉనికిని ప్రమాదంలోకి నెడుతున్నాయి. పక్షుల ఆవాసాలను విధ్వంసం చేయడం, అడవుల నరికివేతతో వేడి గాలులు పెరగడం, పక్షుల వ్యాధులు ప్రభలడం లాంటి అవాంఛనీయ అంశాలతో పక్షిజాతి మనుగడ ప్రభావితం అవుతున్నది.

పక్షిజాతుల పరిరక్షణ మార్గాలు:

పక్షిజాతులను కాపాడుకోవడానికి హరిత ప్రకృతి శోభలను పెంచడం, వన్య పక్షిజాతుల ఆవాసాలైన అడవులను పరిరక్షించుకోవడం, పక్షుల పుస్తకాలను ముద్రించడం, పక్షుల పార్కులను ఏర్పాటు చేయడం, కొన్ని రకాల పక్షులను పెంచుకోవడం, ఇంటి ఆవరణలో పక్షులకు తిండి గింజలు/ పండ్లు ఏర్పాటు చేయడం, పక్షులు నీరు తాగడానికి ప్రత్యేక తొట్టీలు ఏర్పాటు చేయడం, పక్షి వేటగాళ్లను కట్టడి చేయడం, అరుదైన పక్షి మాంసానికి దూరంగా ఉండడం, పక్షి గుళ్లను రక్షించడం లాంటి కనీస చర్యలు పక్షిజాతుల పరిరక్షణకు దోహదపడతాయి. పిల్లలకు పక్షుల పుస్తకాలు/వాటి పేర్లు పరిచయం చేయడం, పక్షి ప్రేమికుల సంఘంలో సభ్యత్వం తీసుకోవడం, పక్షుల అభయారణ్యాలు కాపాడుకోవడం, పక్షుల పెంపక కేంద్రాలకు నిధులు దానం చేయడం, పక్షులు ఇష్టపడే వృక్షాలను పెంచడం, పక్షి గూళ్లను కాపాడడం లాంటి పలు చర్యలు పక్షిజాతి ఆరోగ్య మనుగడకు దోహదపడతాయి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించిన ఏపీ సీఎం జగన్..

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. గురువారం తాడేపల్లి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సీఎం జగన్.. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. అక్కడ జగన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు.కేసీఆర్ ఇటీవలే తన ఫామ్‌హౌస్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్యులు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్.. కేసీఆర్‌ను పరామర్శించారు. బీఆర్ఎస్ అధినేత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.

భారత్‌లో రోజురోజుకూ పెరుగుతున్న కొవిడ్ కేసులు

న్యూ డిల్లీ జనవరి 4(ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. రోజురోజుకూ కొవిడ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా 24 గంటల వ్యవధిలో 600కు పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో 602 కరోనా కేసులు బయటపడ్డాయి.తాజా కేసులతో కలిపి దేశంలో ప్రస్తుతం క్రియాశీల కేసుల సంఖ్య 4,440కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 5 మరణాలు నమోదయ్యాయి. దీంతో కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,371కి పెరిగింది. దేశంలో ఇప్పటి వరకూ 4,44,77,272 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

లక్షద్వీప్‌లోని కవరత్తిలో 1150 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజున లక్షద్వీప్ లోని కవరత్తి లో అనేక అభివృద్ధి ప్రాజెక్టుల కు శంకుస్థాపన చేయడం, ప్రారంభించడంల తో పాటు ఆ పథకాల ను దేశ ప్రజల కు అంకితమిచ్చారు కూడాను. ఆయా ప్రాజెక్టుల విలువ 1150 కోట్ల రూపాయల కు పైగానే ఉంది. ఈ రోజు న చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల లో భాగం గా సాంకేతిక విజ్ఞానం, శక్తి, జల వనరులు, ఆరోగ్య సంరక్షణ, ఇంకా విద్య లు సహా అనేకమైన రంగాల కు చెందిన పథకాలు ఉన్నాయి. లాప్‌టాప్ స్కీము లో భాగం గా విద్యార్థుల కు ప్రధాన మంత్రి లాప్‌టాప్ లను అందజేయడం, బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం లో భాగం గా పాఠశాల విద్యార్థుల కు సైకిళ్ళ ను ఇవ్వడం చేశారు. రైతుల కు మరియు మత్స్యకార లబ్ధిదారుల కు పిఎమ్ కిసాన్ క్రెడిట్ కార్డుల ను సైతం ఆయన అందజేశారు.

జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, లక్షద్వీప్ యొక్క శోభ మాటల కు అందనిది అని అభివర్ణించారు. తాను ఆగత్తీ, బంగారం మరియు కవరత్తి లను సందర్శించి, అక్కడి పౌరుల తో భేటీ అయిన సంగతి ని ఆయన ప్రస్తావించారు. "లక్షద్వీప్ యొక్క భౌగోళిక విస్తీర్ణం చిన్నదే అయినప్పటికీ కూడాను ప్రజల మనస్సు లో సాగరమంత లోతైనవి గా ఉన్నాయి" అని ప్రధాన మంత్రి చెప్తూ, వారు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నందుకు గాను వారి కి ఆయన తన ధన్యవాదాల ను తెలియ జేశారు.

సుదూర ప్రాంతాల ను, సరిహద్దు ప్రాంతాల ను, కోస్తా తీర ప్రాంతాల ను మరియు ద్వీపాల ప్రాంతాల ను చాలా కాలం గా చిన్నచూపు చూడటం జరిగింది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. "అటువంటి ప్రాంతాల కు ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలి అని మా ప్రభుత్వం సంకల్పించుకొంది" అని ఆయన అన్నారు. మౌలిక సదుపాయాలు, సంధానం, నీరు, ఆరోగ్యం మరియు బాలల సంరక్షణ రంగాల కు సంబంధించిన ప్రాజెక్టుల ను చేపట్టిన సందర్భం లో ఆ ప్రాంత ప్రజల కు ఆయన అభినందనల ను తెలియ జేశారు.

లక్షద్వీప్ యొక్క అభివృద్ధి దిశ లో ప్రభుత్వం నడుం కట్టిన ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. పిఎమ్ ఆవాస్ యోజన (గ్రామీణ) పథకం అమలు లో వంద శాతం ఫలితాల ను సాధించడాన్ని గురించి, ఉచిత ఆహార పదార్థాల సరఫరా ను ప్రతి ఒక్క లబ్ధిదారు చెంతకు తీసుకు పోవడం గురించి, పిఎమ్ కిసాన్ క్రెడిట్ కార్డుల అందజేత ను గురించి, ఆయుష్మాన్ కార్డుల అందజేత ను గురించి, మరి అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ ఎండ్ వెల్ నెస్ సెంటర్ యొక్క అభివృద్ధిని గురించి ప్రధాన మంత్రి వివరించారు. "ప్రభుత్వ పథకాలు అన్నిటినీ లబ్ధిదారులు అందరికీ అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం పరిశ్రమిస్తున్నది" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా లబ్ధిదారుల కు డబ్బును అందించే పని లో పారదర్శకత ను సాధించడం గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రక్రియ అవినీతిని చాలా వరకు అరికట్టింది అన్నారు. లక్షద్వీప్ లో ప్రజల హక్కుల ను లాగివేసుకొనేందుకు ప్రయత్నించిన వారిని ఎట్టి పరిస్థితుల లో వదలి పెట్టేది లేదు అంటూ ఆయన హామీని ఇచ్చారు.

వేగవంతమైనటువంటి ఇంటర్ నెట్ సదుపాయాన్ని ఒక వెయ్యి రోజుల లోపల కల్పించడాన్ని గురించి 2020వ సంవత్సరం లో తాను పూచీ ని ఇచ్చిన సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వచ్చారు. కొచి-లక్షద్వీప్ ఐలండ్స్ సబ్‌మరీన్ ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్ (కెఎల్ఐ-ఎస్ఒఎఫ్‌సి) ప్రాజెక్టును ప్రజల కు ఈ రోజు న అంకితం చేయడమైంది. మరి ఇది లక్షద్వీప్ లో ప్రజల కు 100 రెట్ల వేగవంతమైనటువంటి ఇంటర్ నెట్ ప్రాప్తి కి పూచీ పడుతుంది అని ఆయన వివరించారు. ఇది ప్రభుత్వ సేవలు, వైద్య చికిత్స, విద్య, ఇంకా డిజిటల్ బ్యాంకింగ్ ల వంటి సౌకర్యాల ను మెరుగు పరుస్తుంది అని ఆయన అన్నారు. లక్షద్వీప్ ను ఒక లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి పరచేందుకు ఉన్న అవకాశాలు దీనితో బలాన్ని పుంజుకొనున్నాయి అని ఆయన వివరించారు. లో టెంపరేచర్ థర్మల్ డిసెలినేశన్ (ఎల్‌టిటిడి) ప్లాంట్ ను కద్‌మత్ లో నెలకొల్పుతున్న సంగతి ని గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ, లక్షద్వీప్ లో ప్రతి ఒక్క కుటుంబాని కి నల్లా ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సంబంధించిన పనులు త్వరిత గతి న ముందుకు సాగుతున్నాయి అన్నారు.

లక్షద్వీప్ కు తాను చేరుకోగానే ప్రముఖ పర్యావరణవేత్త శ్రీ అలీ మానిక్‌ఫాన్ తో సమావేశం అయినట్లు ప్రధాన మంత్రి చెప్పారు. లక్షద్వీప్ ద్వీప కల్పం యొక్క సంరక్షణ దిశ లో శ్రీ అలీ మానిక్‌ఫాన్ చేసిన పరిశోధనల ను మరియు నూతన ఆవిష్కరణల ను గురించి కూడా ప్రధాన మంత్రి వివరించారు. శ్రీ అలీ మానిక్‌ఫాన్ కు 2021 వ సంవత్సరం లో పద్మ శ్రీ పురస్కారాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వడం పట్ల శ్రీ నరేంద్ర మోదీ అమిత సంతృప్తి ని వ్యక్తం చేశారు. లక్షద్వీప్ లో యువతీ యువకుల విద్యాభ్యాసం మరియు నూతన ఆవిష్కరణ ల రంగం లో వారి ముందంజ కు గాను కేంద్ర ప్రభుత్వం మార్గాన్ని సిద్ధం చేస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు న విద్యార్థుల కు సైకిళ్ళ ను మరియు లాప్ టాప్ లను అందజేసిన సంగతి ని ఆయన ప్రస్తావించారు. మునుపటి కాలం లో లక్షద్వీప్ లో అగ్రగామి విద్య బోధన సంస్థ అంటూ ఒకటైనా లేదు; దీనితో యువత ఈ దీవుల నుండి ఇతర ప్రాంతాల కు తరలి వెళ్ళారు అని ఆయన అన్నారు. ఉన్నత విద్య బోధన సంస్థల ను ప్రారంభించే దిశ లో తీసుకొన్న చర్యల ను గురించి శ్రీ నరేంద్ర మోదీ వివరిస్తూ, ఆంట్రోట్ మరియు కద్‌మత్ దీవుల లో ఆర్ట్స్ ఎండ్ సైన్స్ కోర్సుల ను మొదలు పెట్టడం తో పాటు మినికాయ్ లో పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. "ఇవి లక్షద్వీప్ లో యువతీ యువకుల కు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

హజ్ యాత్రికుల కోసం చేపట్టిన చర్యలు లక్షద్వీప్ లోని ప్రజల కు కూడా ప్రయోజనం కలిగించాయి అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. హజ్ వీజా నిబంధనల ను సరళతరం చేయడాన్ని గురించి, అలాగే వీజా పొందడం కోసం అమలవుతున్న ప్రక్రియ ను డిజిటలైజ్ చేయడం గురించి, 'మెహరమ్' లేకున్నా, హజ్ యాత్ర కు వెళ్ళేందుకు మహిళల కు అనుమతి ని ఇవ్వడం గురించి ఆయన వివరించారు. ఈ ప్రయాసల తో 'ఉమ్‌రా' కోసం వెళుతున్న భారతీయుల సంఖ్య గణనీయం గా వృద్ధి చెందింది అని ఆయన అన్నారు.

ప్రపంచ సముద్ర సంబంధి ఆహార బజారు లో భారతదేశం తన వాటా ను పెంచుకోవడం కోసం చేస్తున్న కృషి ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా తెలియ జేశారు. ఈ కృషి ద్వారా లక్షద్వీప్ కు మేలు చేకూరుతున్నది. ఎలాగంటే స్థానిక టూనా చేపల ను జపాన్ కు ఎగుమతి చేయడం సాధ్యపడింది అని ఆయన అన్నారు. ఎగుమతుల కు అనువైన నాణ్యమైన స్థానిక చేపల నిలవల అవకాశాలు మత్స్యకారుల జీవన రూపురేఖల ను గణనీయం గా మార్చివేయగలుగుతాయని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సీవీడ్ ఫార్మింగు కు గల అవకాశాల ను అన్వేషించడం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం లో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అని ఆయన నొక్కి చెప్పారు. కవరత్తీ లో మొట్టమొదటి సారి గా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ అండ తో పనిచేసేటటువంటి సౌర శక్తి ప్లాంటు ఆ తరహా కార్యక్రమాల లో ఒక కార్యక్రమం అని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాల కాలం లో (ఆజాదీ కా అమృత్ కాల్) భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందినటువంటి దేశం గా ఆవిష్కరించడం లో లక్షద్వీప్ యొక్క పాత్ర ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఈ కేంద్రపాలిత ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యటక చిత్రపటం లో స్థానాన్ని దక్కించుకొనేటట్లుగా ప్రభుత్వం చేస్తున్న కృషి ని గురించి ప్రధాన మంత్రి వివరించారు. ఇటీవలే ఇక్కడ ముగిసినటువంటి జి-20 సమావేశం గురించి ఆయన ప్రస్తావించి, లక్షద్వీప్ అంతర్జాతీయ గుర్తింపు ను సంపాదించుకొంది అన్నారు. స్వదేశ్ దర్శన్ పథకం లో భాగం గా లక్షద్వీప్ ను దృష్టి లో పెట్టుకొని ఒక నిర్దిష్ట గమ్యస్థానాల తో కూడినటువంటి బృహత్ ప్రణాళిక కు రూపకల్పన జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రెండు బ్లూ-ఫ్లాగ్ బీచ్ లకు లక్షద్వీప్ నిలయం గా ఉన్న విషయాన్ని ఆయన చాటిచెప్తూ, కద్‌మత్ మరియు సుహేలీ దీవుల లో వాటర్ విలా ప్రాజెక్టు ల అభివృద్ధి జరిగిన అంశాన్ని ప్రస్తావించారు. "లక్షద్వీప్ క్రూజ్ టూరిజమ్ పరం గా ఒక ప్రధానమైన గమ్యస్థానం గా మారుతోంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. అయిదు సంవత్సరాల కిందటి కాలం తో పోల్చి చూసినప్పుడు ఈ ప్రాంతాని కి విచ్చేస్తున్న యాత్రికుల సంఖ్య లో వృద్ధి అయిదు రెట్లు ఉంది అని ఆయన అన్నారు. భారతదేశ పౌరులు విదేశాల ను సందర్శించాలి అని నిర్ణయం తీసుకొనేందుకు ముందు గా దేశం లో కనీసం పదిహేను స్థలాల ను చూడాలి అనే తన పిలుపును గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ సందర్భం లో పునరుద్ఘాటించారు. విదేశాల లో ద్వీప దేశాల ను చూడదలచుకొనే వారు లక్షద్వీప్ కు వెళ్ళాలి అని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. "మీరు ఒకసారి లక్షద్వీప్ యొక్క శోభ ను తిలకించారా అంటే, ప్రపంచం లోని ఇతర ప్రదేశాలు ఈ ప్రాంతం ముందు వెల వెలబోతాయి సుమా" అని ఆయన అన్నారు.

లక్షద్వీప్ లో ప్రజల జీవన సౌలభ్యాన్ని, ప్రయాణ సౌలభ్యాన్ని, మరి వ్యాపార నిర్వహణ సంబంధి సౌలభ్యాని కి పూచీ పడడం కోసం వీలు ఉన్న ప్రతి ఒక్క చర్య ను కేంద్ర ప్రభుత్వం తీసుకొంటూనే ఉంటుందంటూ సభికుల కు ప్రధాన మంత్రి హామీ ని ఇచ్చారు. "ఒక వికసిత్ భారత్ ను రూపొందించడం లో లక్షద్వీప్ ఒక బలమైనటువంటి భూమిక ను పోషిస్తుంది" అని చెప్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

లక్షద్వీప్ లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ ప్రఫుల్ పటేల్ తదితరులు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్నారు.

లక్షద్వీప్ పర్యటన లో భాగం గా ప్రధాన మంత్రి 1,150 కోట్ల రూపాయల కు పైగా విలువైన ప్రాజెక్టుల లో కొన్నిటిని జాతి కి అంకితం చేయడంతో పాటు మరికొన్నిటికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతం లో ఇంటర్ నెట్ సదుపాయం అత్యంత బలహీనం గా ఉండడం ఇక్కడి ప్రధాన సమస్య. దీనిని పరిష్కరించేందుకు చేపట్టిన పరివర్తనాత్మక చర్యల లో భాగం గా కొచి-లక్షద్వీప్ ఐలండ్స్ సబ్‌మరీన్ ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్ (కెఎల్ఐ-ఎస్ఒఎఫ్‌సి) ప్రాజెక్టు ను ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ సమస్య పరిష్కారం దిశ లో ఈ ప్రాజెక్టు విషయమై ఆయన 2020వ సంవత్సరం లో ఎర్ర కోట మీది నుండి స్వాతంత్ర్య దినం నాడు ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ఒక ప్రకటన ను చేశారు. ఈ ప్రాజెక్టు ను ఇక పూర్తి కాగా ప్రధాన మంత్రి దీనిని ప్రారంభించారు. దీని ద్వారా ఇకమీదట ఇంటర్ నెట్ వేగం 100 రెట్లు (1.7 జిబిపిఎస్ నుండి 200 జిబిపిఎస్ కు) పెరుగుతుంది.

గురుకులాల్లో ఐదవతరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, జనవరి 4: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు అర్హులైన నాలుగోవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కూసుమంచి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పీ.వి పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 100 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకొని 2024 జనవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు. 5వ తరగతి ప్రవేశాల కోసం ఫిబ్రవరి 11న, ఉదయం11గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పూర్తివివరాలకు http://tgcet.cgg.gov.in ను సందర్శించాలన్నారు.

సీతమహాలక్ష్మి మృతిపట్ల మాజీమంత్రి పువ్వాడ సంతాపం..

ఖమ్మం, జనవరి 4: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం మామిళ్ల గూడెంకు చెందిన కప్పగంతు సీతమహాలక్ష్మి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం వారి నివాసంలో ఉంచిన ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వారి కుమారులు రామకృష్ణ, వేణుగోపాల్ ఇతర కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. సీతామహాలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.నివాళులు అర్పించిన వారిలో స్తంబాద్రి లక్ష్మి నరసింహ స్వామి(గుట్ట) ఆలయ కమిటీ చైర్మన్ గోలి చిన్నా, గోలి అనూప్, తదితరులున్నారు.

సూది గుచ్చి రక్తం తీయనవసరం లేకుండానే షుగర్ టెస్ట్

-తక్కువ ఖర్చుతో ఒక పరికరాన్ని కనుగొన్న ఏలూరు శాస్త్రవేత్త శ్రీనివాసరావు

అమరావతి జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశంలో కోట్లాది మందిని పట్టి పీడిస్తున్న వ్యాధి మధుమేహం. ఇటీవల 18 ఏండ్ల లోపు వారూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఈ వ్యాధిని గుర్తించాలంటే సూది గుచ్చి శరీరంలోని రక్తాన్ని తీయాలి. ఇది రోగికి బాధ కలిగించే ప్రక్రియ. పైగా కొందరు సూదంటే చాలు భయంతో వణికిపోతారు. అయితే అలా సూది గుచ్చి రక్తం తీయనవసరం లేకుండానే తక్కువ ఖర్చుతో ఒక పరికరాన్ని కనుగొన్నారు ఏపీలోని ఏలూరు జిల్లాకు చెందిన శాస్త్రవేత్త పూసా చిరంజీవి శ్రీనివాసరావు.కేవలం చెమట ద్వారా మధుమేహాన్ని నిర్ధారించే ఎలక్ట్రో కెమికల్ పరికరాన్ని కనుగొనగా, దానిని రెండేళ్ల పాటు పరీక్షించిన ఇండియన్ పేటెంట్ అథారిటీ గత నెల 29న పేటెంట్ హక్కులు కల్పించింది. నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీనివాసరావు ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదివిన ఆయన ఆంధ్రా యూనివర్సిటీలో పీజీ, తర్వాత పీహెచ్‌డీ చేసి, ప్రస్తుతం ఐఐటీ కాన్పూర్‌లో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో సైంటిస్టుగా పనిచేస్తున్నారు. శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని నిర్ధారించడానికి రక్తాన్ని తీయనవసరం లేకుండా కేవలం చెమటను పరీక్షించి నిమిషంలో ఈ పరికరంతో మధుమేహాన్ని లెక్కించవచ్చని ఆయన తెలిపారు. ఈ పరికరం అందుబాటులోకి వస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఖర్చు కూడా తగ్గుతుందని శ్రీనివాసరావు చెప్పారు.

రాష్ట్రంలోని విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

- జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ సెలవు దినాలు

హైదరాబాద్ జనవరి 4(ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలోని విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరు రోజులు సెలవులు ప్రకటించింది. జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ సెలవులు ఉంటాయని వెల్లడించింది. ఈ మేరకు పాఠశాల విద్యాడైరెక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని పాఠశాలలకు ఈ సంక్రాంతి సెలవులు వర్తిస్తాయని పేర్కొంది.జనవరి 12వ తేదీన సెలవులు ప్రారంభం కానున్నాయి. 13వ తేదీన రెండో శనివారం కావడంతో పాఠశాలలకు సెలవు ఉంటుంది. ఇక 14 ఆదివారం భోగి పండుగ వచ్చింది. 15వ తేదీన సంక్రాంతి కాగా, 16న కనుమ పండుగ ఉంది. ఇక 17వ తేదీన ప్రభుత్వం పాఠశాలలకు అదనంగా సెలవు ఇచ్చింది. మొత్తం ఆరు రోజులు విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. 18వ తేదీన అన్ని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నట్లు ప్రకటనలో వెల్లడించింది.

పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్య..

అమరావతి, జనవరి 4: పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో ఉరివేసుకుని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా, పలమనేరులో చోటుచేసుకుంది. శ్రీరంగరాజపురంకు చెందిన రసజ్ఞ (17) అనే విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉరివేసుకొన్న విద్యార్థినిని చూసి హుటాహుటిన పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విద్యార్థిని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

ఆయుర్వేద బోధన నిపుణుల కోసం 'స్మార్ట్ 2.0' ప్రారంభించబడింది

న్యూఢిల్లీ, జనవరి 4: సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ (సి సి ఆర్ ఎ ఎస్), నేషనల్ కమీషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఎన్ సి ఐ ఎస్ ఎం)తో కలిసి ఆయుర్వేదానికి సంబంధించిన ప్రాధాన్య రంగాలలో పరస్పర సహకారం ద్వారా దేశవ్యాప్తంగా ఆయుర్వేద విద్యా సంస్థలు/ ఆసుపత్రులతో క్లినికల్ అధ్యయనాలను ప్రోత్సహించేందుకు 'స్మార్ట్ 2.0' (బోధన నిపుణులలో ఆయుర్వేద పరిశోధన మెయిన్ స్ట్రీమింగ్ కోసం స్కోప్) కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ప్రొఫెసర్ రాబినారాయణ ఆచార్య, డి జి, సి సి ఆర్ ఎ ఎస్ ప్రకారం, బాల్ కసా, పోషకాహారలోపం, తగినంత చనుబాలివ్వడం, అసాధారణమ

ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే

ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ఆరేపల్లి కమలాకర్

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని గాంధీ భవన్ ప్రకాశం హాల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు ఆరేపల్లి కమలాకర్ పాల్గొని సావిత్రిబాయి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతనం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాప డానికి కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనినియాడారు. అజ్ఞాన జీవితాల్లో అక్షరజ్యోతి సావిత్రిబాయి సనాతన కట్టుబాట్లతో సతమతమౌతూ.. చదువుకు నోచక అజ్ఞానం, అచేతనం, అనారోగ్యం, అంధవిశ్వాసం, ఆకలిదప్పులు, అసమానతల ఊబిలో పడి ఉక్కిరిబిక్కిరౌతున్న దేశంలోని సర్వ సమస్యలకు, సకల రుగ్మతలకు అవిద్యే" మూల కారణమని భావించి అట్టడుగు వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్యనందించి,, వారి చీకటి బతుకుల్లో సమూలమైన మార్పుకై.. సామాజిక స్పృహతో కూడిన విజ్ఞానవంతమైన సమతా చైతన్యపు అక్షరదీప్తులను" వెలిగించిన నవనాగరిక చైతన్యమూర్తి సావిత్రి బాయి. నిరాధారణకు గురైన సమాజమే తన బిడ్డలుగా భావించి సంతానం కాకుండా పసరుతాగి కుటుంబ నియంత్రణ చేసుకొన్న అపార త్యాగమయి, దయామయి, కరుణామయి, ప్రేమాస్వరూపిణి, ధీశాలి, రచయిత్రి, విద్యాప్రధాయిని, తొలి ఉపాధ్యాయిని, చదువులతల్లి సావిత్రిబాయి పూలే జయంతినే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" గా నిర్వహించాలని కోరుకుంటూ సమస్త దేశ ప్రజానీకానికి, భారతీయ సామాజిక సంస్కర్త. సావిత్రిబాయి పూలే, భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత వేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు సన్నారు. అనంతరం నిర్వాహకులు కమలాకర్ నుది లీడర్ అవార్డ్ తో ఘనంగా సన్మానించారు.

తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టుబడులు

-ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు

-సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదింపులు జరిపారు. అమర రాజా ఎనర్జీ ఉ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ ఉ మొబిలిటీ (ఎఖీఇఉఓ) భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్ మరియు మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ంఅఅ), లిథియం-అయాన్ బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్‌లోని ఇ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ మరియు ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ ఉ మొబిలిటీ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ వెహికల్స్, న్యూ ఎనర్జీ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక పోషిస్తోందని, కొత్త పరిశ్రమల స్థాపనకు తగినంత మద్దతును ఆశిస్తున్నామని అన్నారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో మరిన్ని పెట్టుబడులకు తమ కంపెనీ సంసిద్ధతను ఆయన వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సముద్ర జలాల్లో డైవింగ్ మాస్క్‌ను ధరించి స్విమ్మింగ్ చేసిన ప్రధాని మోదీ

- లక్షద్వీప్ ప్రశాంతత మంత్రముగ్ధుల్ని చేస్తుంది: మోదీ



న్యూ డిల్లీ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రెండు రోజుల పర్యటనలో భాగంగా లక్షద్వీప్‌లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాహసోపేతమైన స్నార్కెలింగ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్వాస తీసుకునేందుకు ట్యూబ్‌తో (స్నార్కెల్) అనుసంధానించిన డైవింగ్ మాస్క్‌ను ధరించి సముద్ర జలాల్లో ఆయన స్విమ్మింగ్ చేశారు. స్నార్కెలింగ్ విధానంలో తల సహా పూర్తి శరీరాన్ని నీళ్లలో ఉంచి, ముఖాన్ని కిందికి ఉంచి స్విమ్మింగ్ చేస్తారు.

ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.ఒక ట్వీట్‌లో తాను స్నార్కెలింగ్ చేసిన ఫొటోలను పంచుకున్నారు. సముద్ర జల చరాల ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. మరో ట్వీట్‌లో షేర్ చేసిన ఫొటోలలో ప్రధాని మోదీ ప్రశాంతంగా సేదతీరుతూ కనిపించారు. తెల్లటి కుర్తాలో కనిపించగా బ్యాక్‌గ్రౌండ్‌లో ఇసుక, సముద్రపు నీళ్లు ఆహ్లాదకరంగా ఆకట్టుకున్నాయి. తెల్లటి చెప్పులు ధరించి బీచ్‌లో అటు ఇటు సరదాగా షికారు చేశారు.

లక్షద్వీప్ ప్రశాంతత మంత్రముగ్ధుల్ని చేస్తుంది: మోదీ

సాహసాలు చేయాలనుకునేవారు లక్షద్వీప్‌ను మీ జాబితాలో చేర్చుకో ండి. నా విడిది సమయంలో స్నార్కెలింగ్‌ని ప్రయత్నించాను. ఇది నిజంగా అద్భుతమైన అనూభూతి!" అంటూ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. " ప్రకృతి అందాలతో పాటు లక్షద్వీప్ ప్రశాంతత కూడా మనల్ని మంత్రముగ్ధులను చేస్తుంది. 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం మరింతగా కష్టపడి ఎలా పని చేయాలో లక్షద్వీప్ ఆలోచన కలిగించింది" అని మరో ట్వీట్‌లో పేర్కొన్నారు

అరేబియా సముద్రంలో అప్రమత్తతతో నిఘా

కొనసాగిస్తున్న భారత నౌకాదళ బృందాలు



న్యూఢిల్లీ, జనవరి 4: భారత నౌకాదళం ఉత్తర/మధ్య అరేబియా సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో సముద్ర భద్రతను పర్యవేక్షిస్తోంది. ఈ మిషన్‌లో భాగంగా, భారత నౌకాదళ నౌకలు, విమానాలు అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాయి, మెరుగైన నిఘాను నిర్వహిస్తున్నాయి.

గత వారం రోజులుగా, ఈ ప్రాంతంలోని భారత నౌకాదళ ప్రత్యేక బృందాలు పెద్ద సంఖ్యలో మత్స్యకారుల పడవల్లో సోదాలు నిర్వహించాయి.భారత నౌకాదళ సముద్ర నిఘా విమానం, ఆర్‌పీఏఏలు నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.

ఐమాక్, ఐఎఫ్‌సీ ఐఓఆర్ సముద్ర రవాణాను నిశితంగా పరిశీలిస్తున్నాయి, ముఖ్యంగా ఆ ప్రాంతంలో వెళుతున్న భారతీయ వ్యాపార నౌకలకు భద్రత కల్పిస్తున్నాయి. ఈఈజెడ్‌లో మెరుగైన నిఘా కోసం భారతీయ తీర రక్షణ దళంతో భారత నౌకాదళం సమన్వయం చేసుకుంటోంది.

జాతీయ సముద్ర సంస్థల సమన్వయంతో మొత్తం పరిస్థితిని భారత నౌకాదళం నిశితంగా పర్యవేక్షిస్తోంది, ఆ ప్రాంతంలోని వ్యాపార నౌకలు, నావికులకు భద్రత కల్పిస్తోంది.

తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కాను నియమించింది. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా అహ్మద్ నదీమ్, సాగునీటి శాఖ క్యాదర్శిగా రాహుల్ బొజ్జా బదిలీ చేసింది. మొన్నటి వరకు సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌ను ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, ప్రజావాణి స్పేట్ నోడల్ ఆఫీసర్ బాధ్యతలను డీ దివ్యకు అప్పగించింది. నల్గొండ కలెక్టర్‌గా హరిచందన దాసరిని బదిలీ చేసింది. వెయిటింగ్‌లో ఉన్న భారతీ హ్పళికెరికి ఆర్కియాలజీ బాధ్యతలను అప్పగించింది. రంగారెడ్డి కలెక్టర్‌గా కే శశాంక, మహబూబాబాద్ కలెక్టర్‌గా అద్వైత్ కుమార్‌ను బదిలీ చేసింది. టీఎస్ డైరీ డెవలప్ఎ ెంట్ కార్పోరేషన్ ఫెడరేషన్ ఎండీగా చిట్టెం లక్ష్మి, కార్మికశాఖ డైరెక్టర్‌గా క్రిష్ణ ఆదిత్య, మైనారిటీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఆయేషా మస్రత్ ఖానమ్‌ను నియమించింది.సీఎంవో కార్యాలయ జాయింట్ సెక్రెటరీగా సంగీత సత్యనారాయణ, సంగారెడ్డి కలెక్టర్‌గా వల్లూరి క్రాంతి, జోగులాంబ కలెక్టర్‌గా బీఎం సంతోష్, హైదరాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌గా కధీరవన్, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా బీ వెంకటేశం, పీసీబీ సభ్య కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్, ఆయూష్ డైరెక్టర్‌గా ఎం ప్రశాంతి, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ముఖ్య కార్యదర్శిగా డీ కృష్ణ భాస్కర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీగా ఆర్‌వీ కర్ణన్, జీఏడీ కార్యదర్శిగా రఘునందన్‌రావు, పంచాయతీ కార్యదర్శిగా నందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీ పార్టీలో చేరిన దాడి, సి. రామచంద్రయ్య

అమరావతి జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో జోరుగా రాజకీయాలు మారుతున్నాయి. అధికార పార్టీ నుంచి ప్రధాన ప్రతిపక్షంలోకి చేరుతుండగా మరికొందరు అధికార పార్టీలోకి చేరుతున్నారు. వైసీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుటుంబం నిన్న పేర్కొన్న విధంగా బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఆయన కుమారులు రత్నాకర్, జైవీర్, అనకాపల్లికి చెందిన ముఖ్యనాయకులు టీడీపీ కండువా కప్పుకున్నారు.వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య సైతం టీడీపీ లో చేరారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుండడం ప్రారంభించారు. దీంతో కొందరికి అవకాశాలు చేజారుతుండడంతో అలక చెందిన నాయకులు, మాజీలు ఇతర పార్టీల వైపు దిక్కులు చూస్తున్నారు.దాడి వీరభద్రరావు కుమారులు వచ్చే ఎన్నికల్లో పోటీకి ఆసక్తి ని కనబరుస్తున్నారు. అయితే వైసీపీలో అవకాశం రాని పరిస్థితి ఉండడంతో మంగళవారం వైసీపీకి రాజీనామా చేశారు.

అసిరినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి

అమరావతి, జనవరి 4: శ్రీకాకుళం జిల్లాలో టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన "నిజం గెలవాలి" యాత్ర ప్రారంభమైంది. ఇవాళ ఉదయం ఎచ్చెర్ల నియోజకవర్గం జి.సిగడం మండలం దవలపేట గ్రామానికి భువనేశ్వరి చేరుకున్నారు. దవలపేట గ్రామంలో కంచరన అసిరినాయుడు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక అసిరినాయుడు (55సం.లు) అక్టోబర్ 4న గుండెపోటుతో మరణించారు. ఆసిరి నాయుడు కుటుంబాన్ని పరామర్శించి రూ.3లక్షలు చెక్కు అందించిన భువనేశ్వరి. ఆమె వెంట మాజీ మంత్రి కళావెంకటరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నమీబియా చిరుత ఆశాకు మూడు పిల్లలు జన్మించాయని వెల్లడించిన కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, జనవరి 4: కునో జాతీయ పార్కు ముగ్గురు కొత్త సభ్యులను స్వాగతించిందని వెల్లడించిన కేంద్ర పర్యావరణం ఉ అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్, తన సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. నమీబియా చిరుత ఆశాకు మూడు పిల్లలు జన్మించాయని చెప్పారు.

పర్యావరణ సమతౌల్యాన్ని పునరుద్ధరించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక కార్యక్రమం 'ప్రాజెక్ట్ చిరుత'కు ఇది గొప్ప విజయమని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ప్రాజెక్టులో పాలుపంచుకున్న నిపుణులను, కునో వన్యప్రాణి అధికారులను, భారతదేశంలోని వన్యప్రాణి ప్రేమికులకు శ్రీ యాదవ్ అభినందనలు తెలిపారు.

తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలిసిన వైఎస్ షర్మిల

-తన కుమారుడి నిశ్చితార్థం, పెళ్లికి రావాలని ఆహ్వానం

అమరావతి జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలుసుకున్నారు. తన భర్త అనిల్, కుమారుడు రాజారెడ్డితో కలిసి తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లారు. తన కుమారుడి నిశ్చితార్థం, పెళ్లికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్‌తో దాదాపు 25 నిమిషాల పాటు భేటీ అయ్యారు. అనంతరం జగన్ ఇంటి నుంచి ఆమె తిరిగి వెళ్లిపోయారు. 2021లో ఇడుపులపాయలో జగన్, షర్మిల కలుసుకున్నారు. మళ్లీ దాదాపు రెండేండ్ల తర్వాత అన్నాచెల్లెళ్లు కలుసుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికరంగా మారింది. చాలాకాలం తర్వాత జగన్, షర్మిల కలుసుకోవడంతో ఏపీ రాజకీయ పరిణామాలపై చర్చ జరిగి ఉంటుందా అని పలువురు అంచనా వేశారు. అయితే 25 నిమిషాల పాటు మాత్రమే భేటీ కావడంతో రాజకీయాల గురించి కాకుండా.. కేవలం వ్యక్తిగత అంశాలపై మాత్రమే చర్చ జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు.షర్మిల కుమారుడు రాజారెడ్డికి వివాహం నిశ్చయమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 17వ తేదీన అట్లూరి ప్రియతో కుమారుడి వివాహం నిశ్చయించినట్లు షర్మిల స్వయంగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో జనవరి 18వ తేదీన వీరి నిశ్చితార్థ వేడుకను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే మంగళవారం కుటుంబ సమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపులపాలోని వైఎస్సార్ ఘాట్‌ను షర్మిల సందర్శించారు. తొలి ఆహ్వాన పత్రికను అక్కడ ఉంచి తండ్రి ఆశీస్సులు తీసుకున్నారు.

సామాజిక విప్లవ కారిణి సావిత్రిబాయి పూలే: ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు బీసీ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిదినా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళుళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ అణగారిన జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన సామాజిక విప్లవ కారిణి, సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె భారతీయ తొలి బహుజన ఉపాధ్యాయురాయులే కాకుండా సంఘసంస్కర్త అని., రచయిత దేశంలో తొలి మహిళా మండలి వ్యవస్థాపకురాలు, నిరంతరం వెనకబడ్డ ప్రజల జీవితాల్లో మార్పు కోసం, మానవ హక్కుల కోసం నిరంతరం పోరాడిన సేవలను కొనియాడారు. వీర వనిత అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సేన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, నీల వెంకటేష్,అనంతు,వెంకటేష్ యాదవ్,నిరంజన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

"ఆత్మనిర్భర్ భారత్" సాధన దిశగా మరో ముందడుగు

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు "ఆత్మనిర్భర్ భారత్" సాధన కోసం జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా కందిపప్పు సేకరణ, కొనుగోలు, చెల్లింపుల కోసం రేపు న్యూ ఢిల్లీలో కేంద్ర హోం, సహకార మంత్రి శ్రీ అమిత్ షా ప్రత్యేక పోర్టల్ ప్రారంభిస్తారు. "ఆత్మనిర్భర్ భారత్" సాధన దిశగా కందిపప్పు ప్రత్యేక పోర్టల్ మరో ముందడుగు గా ఉంటుంది. పోర్టల్ ను ప్రారంభించిన అనంతరం శ్రీ అమిత్ షా పప్పు దినుసుల్లో స్వావలంబన అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో ప్రసంగిస్తారు. కంది పండిస్తున్న రైతులకు స్వావలంబన కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతు-కేంద్రీకృత కార్యక్రమం ద్వారా నాఫెడ్, ఎన్ సి సి ఎఫ్ ద్వారా సేకరణ ప్రక్రియ ను క్రమబద్ధీకరించి, ప్రత్యక్ష బ్యాంకు బదిలీల ద్వారా కందిపప్పు ఉత్పత్తిదారులకు మెరుగైన ధర చెల్లించి సాధికారత కల్పించి దేశీయ పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంచడం, దిగుమతులు తగ్గించడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుంది.

నాఫెడ్, ఎన్ సి సి ఎఫ్ ద్వారా జరుగుతున్న సేకరణ కార్యక్రమాన్ని క్రమబద్ధీకరించి, ప్రత్యక్ష బ్యాంకు బదిలీల ద్వారా కందిపప్పు ఉత్పత్తిదారులకు మెరుగైన ధర చెల్లించి రైతుకు సాధికారత కల్పించడం కోసం కార్యక్రమం ద్వారా కృషి జరుగుతుంది. దీనివల్ల దేశంలో దేశీయ పప్పు ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది. పప్పు ధాన్యాల దిగుమతి తగ్గుతుంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం నాఫెడ్, ఎన్ సి సి ఎఫ్ పోర్టల్ లో నమోదైన రైతుల నుంచి పప్పుధాన్యాల బఫర్ స్టాక్ కోసం పప్పు ధాన్యాలు కొనుగోలుచేస్తారు. కనీస మద్దతు ధర లేదా మార్కెట్ ధరలో ఏది ఎక్కువైతే అది రైతులకు చెల్లిస్తారు.

పోర్టల్ లో రిజిస్ట్రేషన్, కొనుగోలు, చెల్లింపు ప్రక్రియ ఏకగవాక్ష విధానంలో జరుగుతుంది. పోర్టల్ లో రైతులు నేరుగా నేరుగా లేదా పీఏసీఎస్, ఎఫ్ పీవో ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు నాఫెడ్ ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో చెల్లింపులు జరుగుతాయి. రైతు సంక్షేమం లక్ష్యంగా మొత్తం ప్రక్రియ అమలు జరుగుతుంది. రిజిస్ట్రేషన్ నుంచి చెల్లింపు వరకు కార్యకలాపాలను రైతులు సులువుగా తెలుసుకోవచ్చు.

ఈ కార్యక్రమం "ఆత్మనిర్భర్ భారత్" సాధనకు తోడ్పడుతుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, జార్ఖండ్ రాష్ట్రాల్లో కంది పండిస్తున్న రైతులకు ప్రయోజనం కలిగిస్తుంది. రిజిస్ట్రేషన్, సేకరణ, చెల్లింపు ప్రక్రియలను సులభతరం చేస్తుంది. 80 శాతం బఫర్ స్టాక్ ను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయడం ద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల ఆహారోత్పత్తికి భద్రత లభిస్తుంది. భవిష్యత్తులో దేశ ఆహార భద్రతకు భరోసా లభిస్తుంది. బహుభాషా ఎలక్ట్రానిక్ పోర్టల్https://esamridhi.in రైతులు, నాఫెడ్, సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సహకారం పెంపొందించి ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తుంది.

మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమములో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వృద్ధులలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుందని జబ్బులను ఎదుర్కొనే సామర్థ్యము క్షీణిస్తుందని, దీంతో ఇన్ఫెక్షన్ జబ్బులు మరింత త్వరగా దాడి చేయడమే కాదు, అది తీవ్రంగాను పరిణమిస్తుంటాయని మదర్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి హైదరాబాద్ అన్నారు. ప్రకాష్ నగర్ కాలనీలో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాని వృద్ధాశ్రమములో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చౌదరి మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వారందరూ ప్రపంచంలోనే అత్యధిక వయోవృద్ధుల జనాభా భారతదేశంలోనే ఉందని, ఇక్కడ దాదాపు 17 కోట్ల మంది వయసు పైబడిన వారు ఉన్నారని, వయోవృద్ధులలో 71% పైగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని, మిగిలిన 29శాతం నగరాలు, పట్టణాలలో ఉన్నారని, ప్రతి ఐదుగురిలో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారని సాయి చౌదరి తెలిపారు. పెద్దలను ఆదరించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వృద్ధులను అనారోగ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, దగ్గు, అల్సర్లు, కీళ్ల నొప్పులు, రక్తపోటు, గుండె జబ్బులు, మూత్ర సంబంధ వ్యాధులు. మధుమేహము, క్యాన్సరు మొదలైన వ్యాధులు ఎక్కువగా వృద్ధుల్లోనే కనిపిస్తున్నాయని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి అన్నారు.

పశ్చిమ నౌకాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్-చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్

న్యూఢిల్లీ, జనవరి 4: ఏవీఎస్ఎం, ఎన్ఎం, వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ పశ్చిమ నౌకాదళ కమాండ్ (డబ్ల్యూఎన్‌సీ) ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా 2023 జనవరి 03న బాధ్యతలు స్వీకరించారు. ఐఎన్ఎస్ షిక్రాలో జరిగిన గౌరవ వందనం నడుమ, వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి నుంచి బాధ్యతలు అందుకున్నారు.

ముంబైలోని నౌకాదళ డాక్‌యార్డ్‌లోని గౌరవ్ స్తంభ్ వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛంతో నివాళులు అర్పించారు. డబ్ల్యూఎన్‌సీ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ న్యూదిల్లీలోని నౌకాదళ ప్రధాన కార్యాలయంలో వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1986లో నౌకాదళ ఎగ్జిక్యూటివ్ విభాగంలో నియమితులయ్యారు. 37 సంవత్సరాల ఆయన ఉద్యోగ జీవితంలో, భారత నౌకాదళానికి చెందిన చాలా తరగతుల ఓడల్లో పని చేశారు. అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (కమ్యూనికేషన్స్, స్పేస్, నెట్‌వర్క్-సెంట్రిక్ ఆపరేషన్స్) సహా అనేక రకాల కమాండ్, శిక్షణ, సిబ్బంది నియామకాల విభాగాలను పర్యవేక్షించారు. ఫ్లాగ్ ఆఫీసర్ సీ ట్రైనింగ్, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ వెస్ట్రన్ ఫ్లీట్, కమాండెంట్ నేవల్ వార్ కాలేజ్, కంట్రోలర్ పర్సనల్ సర్వీసెస్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఆపరేషన్స్)గాను సేవలు అందించారు. 1992లో నావిగేషన్, డైరెక్షన్‌లో నైపుణ్యం సాధించారు. 2000లో యూకేలో అడ్వాన్స్‌డ్ కమాండ్ అండ్ స్టాఫ్ కోర్సు అభ్యసించారు. 2009లో ముంబైలోని నావల్ వార్ కాలేజీలో నావల్ హయ్యర్ కమాండ్ కోర్సును, 2012లో దిల్లీ నేషనల్ డిఫెన్స్ కాలేజీలో నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కోర్సును నేర్చుకున్నారు.

మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్‌లో ఎంఎస్‌సీ, ఎంఫిల్ పూర్తి చేశారు. లండన్‌లోని కింగ్స్ కాలేజీ నుంచి డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ, ముంబై విశ్వవిద్యాలయంలో ఎంఏ (చరిత్ర), ఎంఫిల్ (పాలిటిక్స్), పీహెచ్‌డీ (ఆర్ట్స్) పూర్తి చేశారు. వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 2009లో నవ సేన పతకం, 2020లో అతి విశిష్ట సేవ పతకం లభించాయి. వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి న్యూదిల్లీలోని నౌకాదళ ప్రధాన కార్యాలయంలో వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.

ఈశాన్య భారతదేశంలో వ్యవసాయ-ఉద్యాన రంగం అభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 4: ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఈశాన్య ప్రాంత వ్యవసాయ మార్కెటింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఈఆర్ఏఎంసీ) కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈశాన్య ప్రాంతానికి చెందిన రైతులు/ ఉత్పత్తిదారుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చేయడానికి, వ్యవసాయాన్ని పెంపొందించడానికి ఎన్ఈఆర్ఏఎంసీ సహకారం అందిస్తుంది. వ్యవసాయ, సేకరణ, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

'ఎన్ఇ ఫ్రెష్' బ్రాండ్ కింద విక్రయించడానికి 2023 లో ఎన్ఈఆర్ఏఎంసీ 140 మెట్రిక్ టన్నులకు పైగా అనాస , అవోకాడో, బ్లాక్ రైస్, జీడి పప్పు, పెద్ద యాలకులు, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు వంటి ఉత్పత్తులను సేకరించింది. తాజా అనాస ఇతర కూరగాయల ఉత్పత్తులకు సంస్థ మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది.

రిటైల్ విభాగంలో 130 పైగా ఉత్పత్తులను ఎన్ఈఆర్ఏఎంసీ వినియోగదారులకు అందిస్తోంది. ప్రాసెస్ చేసిన ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్ కోసం సుమారు 30 మంది స్థానిక పారిశ్రామికవేత్తలు/ ఎంఎస్ఎంఈలు సంస్థ సహకారం పొందుతున్నారు. రిటైల్ ఉత్పత్తుల అమ్మకాల కోసం ఏడు నగరాలు/ పట్టణాల్లో ఎన్ఈఆర్ఏఎంసీ 12 స్టాల్స్ / రిటైల్ అవుట్ లెట్ లను ఏర్పాటు చేసింది. కామాఖ్యా, దిమాపూర్ రైల్వే స్టేషన్లలో వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ (ఓఎస్ఓపీ) స్టాల్స్ ఉన్నాయి.

జిఐ ట్యాగ్ చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 'నెరామాక్ ప్రీమియం' ను ఎన్ఈఆర్ఏఎంసీ ప్రారంభించింది. వ్యవసాయి, ఉద్యానవన జీఐ గుర్తింపు కోసం ఈ ఏడాది 13 ఉత్పత్తులను గుర్తించింది. గుర్తింపు కోసం 1308 మంది రైతుల నమోదు చేసుకున్నారు. ఈశాన్య ప్రాంతంలో వ్యవసాయ రంగ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా ఉంటుందని భావిస్తున్నారు.

10,000 రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, ప్రోత్సాహం కోసం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకం కింద 15,500 మంది రైతులు సభ్యులుగా ఈశాన్య ప్రాంతంలో 205 ఎఫ్ పీఓలు ఏర్పాటు అయ్యాయి.

సుమారు 2000 మంది రైతులు/పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగిస్తూ ఎన్ఈఆర్ఏఎంసీ 17 కార్యక్రమాల్లో పాల్గొంది/ నిర్వహించింది . ఈ సంవత్సరంలో అగర్తలా లోని ఎన్ఈఆర్ఏఎంసీ జీడిపప్పు ప్రాసెసింగ్ ప్లాంట్ (సిపిపి) తిరిగి ఉత్పత్తి ప్రారంభించింది. మేఘాలయలోని బైర్నిహాట్ ఇంటిగ్రేటెడ్ జింజర్ ప్రాసెసింగ్ ప్లాంట్ (ఐజిపిపి)ని పీపీపీ పద్ధతిలో తిరిగి ప్రారంభించారు.

ఈశాన్య చెరకు, వెదురు అభివృద్ధి మండలి (ఎన్ఈసీబీడీసీ) అస్సాంలోని మూడు జిల్లాల్లో 900 హెక్టార్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేసింది. సామర్థ్య నిర్మాణం, శిక్షణ కార్యక్రమాలకు ఎన్ఈసీబీడీసీ ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్ఇసిబిడిసి 21 శిక్షణ / నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి 463 మందికి చెరకు, వెదురు పెంపకంలో శిక్షణ ఇచ్చింది.

ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈశాన్య ప్రాంత మండలి నమకూర్చిన 448.46 లక్షల రూపాయల ఖర్చుతో నాగాలాండ్ లోని దిమాపూర్ లోని సోవిమా గ్రామంలో వెదురు ఆధారిత క్రాఫ్ట్ కాన్సంట్రేషన్ సెంటర్ ను 2023 నవంబర్ 22న నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ నైఫియు రియో పలువురు ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. నాగాలాండ్ సంప్రదాయ, ఆధునిక చేనేత, హస్తకళలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ఈ కేంద్ర కృషి చేస్తుంది.

అస్సాం, మణిపూర్ లోని ఎన్ఈసీబీడీసీ క్లస్టర్ల కళాకారులకు 115 ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు.

ఆధార్ కోసం అగచాట్లు..చెప్పుల లైన్లతో తప్పని తిప్పలు

ఆదిలాబాద్, జనవరి 4: ఎరువుల కోసం నిద్రాహారాలు మాని అర్ధరాత్రి నుండి రైతులు బారులుతీరి, చెప్పుల వరసలు, లాఠీ చార్జీల ఉదంతాలు ఇప్పటికీ మనం మర్చిపోము. తిరిగి అలాంటి సంఘటనలే ఇప్పుడు మన కళ్ళ ముందు కదలాడుతున్నాయి. కొత్తగా అభయ హస్తం, గ్యారెంటీ పథకాలకు ఆధార్ తప్పనిసరి అని , గ్యాస్ కనెక్షన్లు, రాయితీల కోసం ఈ కేవైసీ ద్వారా ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ హుకుం జారీ చేసింది. జనవరి 31 వరకు చివరి గడువు ఉన్నప్పటికీ, ప్రజా పాలన గ్రామసభల్లో ఆర్జీలు సమర్పించుకునేందుకు ఆధార్ కార్డు అప్డేట్ తో జనం మీసేవ కార్యాలయాలు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పొద్దస్తమానం ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు.

ఆహార భద్రత కార్డు కలిగియున్న రేషన్ కార్డుదారులందరూ కొత్త రేషన్ కార్డుల కోసం ఆధార్ తో పాటు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ సభల్లో బారులు కడుతున్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కేవలం ఐదు కేంద్రాలు మాత్రమే ఆధార్ అప్డేట్ కోసం తెరవడంతో వివిధ గ్రామాల ప్రజలు, కాలనీవాసులు అన్ని పనులు వదులుకొని ఉదయం లేచి లైన్లు కడుతున్నారు. గురువారం ఉదయం ఏడు గంటల చలిలో మావల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజలు బారులు తీరి వేచి ఉండటం గమనార్హనీ .వేకువ జామున వచ్చిన వందలాది మంది పేద ప్రజలు మావల తాసిల్దార్ ఆఫీస్ ఎదుట ఇలా చెప్పులు వరుసలు పెట్టుకొని నిరీక్షించడం కనిపించింది. ఆధార్ కార్డులకు ఈ కేవైసీ అప్డేట్ ఇప్పటివరకు 65% పూర్తయిందని, జనవరి 31 తేదీ వరకు గడువు ఉన్నందున గాబరాపడాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు తెల్పి చెప్తున్నారు.

మోదీ పాలనలో భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది: ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, జనవరి 4: దేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ సమయంలో, మనం వికసిత భారత్ సంకల్ప యాత్రను జరుపుకుంటున్నామని, 2008, 09 సమయంలో భారత్ ఆర్థిక వ్యవస్థని 5 బలహీన ఆర్థిక వ్యవస్థ లో ఒకటిగా చూసేవారని, ప్రధాని మోదీ సమర్థ పరిపాలన ఫలితంగానే బలమైన 5 ఆర్థిక వ్యవస్థ లలో ఒకటిగా నేడు దేశం నిలిచిందని కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయతీలలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో మంత్రి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పదేళ్ల పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందని, దేశ ఆర్థిక పరిస్థితి మారుతోంది, దాని ఫలం ప్రతీ పేదవాడికి చేరువవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.

కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు, లబ్ధిదారుల విజయగాథను 'వికసిత భారత్ సంకల్ప యాత్ర' చెబుతోంది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు పథకం ప్రయోజనాలను పొందని వారికి అందజేయడమే ఈ డిజిటల్ వాహనం ఉద్దేశమని ఆయన తెలియజేశారు.

తెలంగాణ కు అందించిన నిధుల గురించి మంత్రి మాట్లాడుతూ,గ్రాంట్ ఇన్ ఎయిడ్ లో రాష్ట్రానికి రూ. 2.5 లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని, రహదారుల అభివృద్ధికి రూ. 93000 కోట్లు, రైల్వే ల అభివృద్ధికి గత 5 సంవత్సరాలలో రాష్ట్రానికి రూ. 4500 కోట్లు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

పిఎం ఉజ్వల యోజన ద్వారా 10 ఏళ్లలో 9.5 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, దీని వల్ల దేశంలో మనం పొగ రహిత వంటిల్లు చూస్తున్నాం. గ్యాస్ మన దగ్గర ఉత్పత్తి బాగా తక్కువగా ఉంది. మనం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం కానీ పిఎం ఉజ్వల ద్వారా రూ 600 కే మోదీ ప్రభుత్వం అందజేస్తుంది. మన ఇరుగు పొరుగు దేశాలలో ఇంత చౌకగా దొరకవు. కేవలం ప్రధాన మంత్రి ద్వారా నే ఇది సాధ్యం అయ్యింది

గ్రామాలకు నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలది, రాష్ట్ర ప్రభుత్వానిది ... కానీ ప్రతీ గ్రామాన్ని చేరుకోవడానికి హర్ ఘర్ నల్ జల్ , జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి ఏర్పాటు చేశారు. 80 కోట్ల మందికి ప్రతీ నెలా 5 కిలోల బియ్యం 5 సంవత్సరాల క్రితమే ప్రారంభమైంది. చిన్న వ్యాపారాలు చేసే వారికి ఎలాంటి గ్యారంటీ లేకుండా రుణాలు ఇవ్వడం సులభతరం చేసింది మోదీ ప్రభుత్వం. వీధి వర్తకులకు పీఎం స్వానిధి ద్వారా రుణాలు మంజూరు చేసి వారి ఉన్నతికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రతి పథకం ప్రతీ ఇంటికి చేరుకోవాలనే లక్ష్యం తో మోదీ గ్యారంటీ వ్యాన్ వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా అందరికీ చేరుకుంటుంది.

అంతకు ముందు కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ వెటిరియల్‌ను మంత్రి ఆవిష్కరించారు. రావల్ కోల్, సైదోని గడ్డ తాండ గ్రామ పంచాయతీ లలో ఏర్పాటు చేసిన వివిధ కేంద్ర ప్రభుత్వ స్టాళ్లను మంత్రి సందర్శించారు.

వివిధ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి మరియు ప్రజలు నేరుగా వాటి నుండి లబ్ధి పొందేందుకు ఈ వాహనాలు దేశంలో తిరుగుతున్నాయి. ప్రజలు దీనిని మోడీ గ్యారెంటీ వాహనంగా పిలుస్తున్నారని ప్రహ్లాద్ జోషి అన్నారు.

ఎన్‌సిసి గణతంత్ర దినోత్సవ శిబిరం 2024లో తొలిసారి పాల్గొననున్న ఈశాన్య ప్రాంతానికి చెందిన ఆల్ గర్ల్స్ బ్యాండ్

న్యూఢిల్లీ, జనవరి 4: ఈశాన్య ప్రాంతానికి చెందిన 45 మంది ఆడపిల్లలతో కూడిన నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) బ్యాండ్ తొలిసారి గణతంత్ర దినోత్సవ శిబిరం 2024 లో పాలుపంచుకుంటోంది. ఈశాన్య ప్రాంత సుసంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ 13-15 వయస్సు మధ్య ఉన్న ఆడపిల్లలు, దేశంలోని నలుమూలలకు ఎన్‌సిసి వ్యాప్తిని ప్రదర్శించనున్నారు.

అత్యధికంగా 907మంది ఆడపిల్లలు సహా మొత్తం 2,274 కేబెట్లు దేశం నలు మూలలకు చెందిన కేడెట్లు నెలరోజుల పాటు జరిగే శిబిరంలో పాల్గొంటారని ఎన్‌సిసి డిజి లెఫ్టనెంట్ గురబీర్‌పాల్ సింగ్ జనవరి 03, 2024న ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసిన ఒక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కేడెట్లలో 122మంది జమ్ముడు కాశ్మీర్, లడాఖ్‌కు చెందిన వారు కాగా, 177మంది ఈశాన్యప్రాంతానికి చెందిన వారునార్నారు. యూత్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్ (వైఇపి) కింద అదనంగా, 25 స్నేహపూర్వక దేశాలకు చెందిన కేడెట్లు, అధికారులు పాలుపంచుకోనున్నారు.

దేశ సుసంపన్న సంప్రదాయాలకు బహిర్గతం చేయడం, క్యాడెట్ల విలువల వ్యవస్థను బలోపేతం చేయడం గణతంత్ర దినోత్సవ శిబిర శిబిర లక్ష్య అని డిజి ఎన్‌సిసి ఉద్ఘాటించారు. ఈ శిబిరం జాతీయ సమగ్రతను ప్రోత్సహించడమే కాక సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేస్తుంది. ఉపరాష్ట్రపతి, రక్షణ మంత్రి, రక్షణశాఖ సహాయ మంత్రి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రిసేవా దళాధిపతులు సహా ఈ శిబిరాన్ని సందర్శిస్తారు.

లెఫ్టనెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ 2023లో ఎన్‌సిసి చేపట్టిన ప్రధాన కార్యకలాపాలను వివరించారు. రెండు వైబ్రెంట్ విలేజ్ ఏరియా క్యాంప్‌లు (సచేతన గ్రామ ప్రాంత శిబిరాలు), మూడు డిఆర్‌డిఒ శిబిరాలు, ఒక ఎయిరోస్పేస్ శిబిరం సహా 39 ఏకభారత్ శ్రేష్ఠ భారత్ శిబిరాలను నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఇతర విజయాలలో మెగాసైక్లోథాన్, నారీ వందన్ రన్, క్రీడా కార్యక్రమాలలో అసాధారణ ప్రదర్శన, పర్వతారోహణ సాహస యాత్రలు, జి 20 కార్యక్రమాలలో ఉనికిని చెప్పుకోవచ్చు.

యువతలో మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా క్యాడెట్ల శిక్షణా తత్వాన్ని మెరుగుపరచామని డీజీ ఎన్‌సిసి ఉద్ఘాటించారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, క్యాడెట్ల సాఫ్ట్ స్కిల్స్‌ను వారి భవిష్యత్తు అవసరాలకు సన్నద్ధం చేయడంపై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. వారిలో ముందుగా జాతీయ స్ఫూర్తిని పెంపొందిచి, మంచి పౌరులుగా మార్చడం అన్నది కీలక భావన అని ఆయన అన్నారు.

హర్యానా, పంజాబ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సెలైన్ వాటర్ ఫ్రిమ్స్ ఆక్వాకల్చర్‌పై ఫిషరీస్ శాఖ సమీక్షా సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 4: ఫిషరీస్ శాఖ కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హర్యానా, పంజాబ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సెలైన్ వాటర్ ఫ్రిమ్స్ ఆక్వాకల్చర్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

హర్యానా, పంజాబ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సెలైన్ వాటర్ ఫ్రిమ్స్ ఆక్వాకల్చర్‌పై ఫిషరీస్ శాఖ కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఆక్వాకల్చర్ కోసం ఉప్పు భూమి వనరులను ఉపయోగించుకోవడానికి అవసరమైన చర్యలను రూపొందించడానికి రాష్ట్రాలు,ఐకార్ మరియు ఇతర ఏజెన్సీల సహకార ప్రయత్నాలను డిఓఎఫ్ వివరించింది. ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలను సృష్టించడానికి రొయ్యల ఆక్వాకల్చర్‌ను అనుసరించడం అలాగే రొయ్యల వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా ఈ రాష్ట్రాల్లో ప్రత్యేకించి గుర్తించబడిన 25 జిల్లాల్లో వ్యవసాయానికి అనువుగా లేని ఉప్పునీటి వనరుల సంభావ్యతను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని హైలైట్ చేయబడింది. పిఎంఎంఎస్‌వై కింద అవసరమైన మద్దతు అందించేందుకు వచ్చే ఏడాది వార్షిక కార్యాచరణ ప్రణాళికలో తమ సెలైన్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ ప్రతిపాదనలు తగిన విధంగా చేర్పబడ్డాయని నాలుగు రాష్ట్రాలు నిర్ధారించాయి.

ఈ రాష్ట్రాల్లో సెలైన్ ల్యాండ్ ఆక్వాకల్చర్‌కు అనేక సవాళ్లు ఉన్నాయని సమావేశంలో అంగీకరించారు. ఈ సవాళ్లను పరిష్కరించడానికి, ఐకార్, రాష్ట్ర మత్స్య శాఖలు మరియు ఇతర ఏజెన్సీల సహాయంతో దేశంలోని ఉత్తర ప్రాంతంలో రొయ్యల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, గుర్తించిన 25లో సంభావ్య క్లస్టర్ మరియు కల్చర్ ఏరియాపై సర్వే చేపట్టేందుకు అవగాహన ప్రచారాన్ని నిర్వహించవచ్చని భావించబడింది. ఐకార్-సిఐఎఫ్ఈ రోహ్‌తక్ కేంద్రం మరియు రాష్ట్రాల మత్స్య శాఖల మధ్య సన్నిహిత సహకారంతో, రైతులు మరియు పారిశ్రామికవేత్తల కోసం రాజస్థాన్‌లోని ఐకార్-సిఐఎఫ్ఈ రోహ్‌తక్ సెంటర్ మరియు చండ్‌ఘోటి కెవికెలో వర్క్‌షాప్‌లు మరియు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించవచ్చు. మంచినీరు/లోతట్టు పొలాలలో తెల్ల రొయ్యల పెంపకం కోసం ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను సమీక్షించడానికి, ఐకార్-సిఐఎఫ్ఈ, రోహ్‌తక్‌లో ఉన్న సౌకర్యాలను బలోపేతం చేయడానికి అలాగే ఉత్తర భారత రాష్ట్రాల్లో సెలైన్ ఆక్వాకల్చర్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయడానికి మరియు స్థిరమైన వ్యూహాలను సిద్ధం చేయడానికి జాతీయ స్థాయి కమిటీని ఏర్పాటు చేయవచ్చని కూడా భావించబడింది.

ప్రపంచంలో రొయ్యల ఉత్పత్తిలో భారతదేశం మొదటిస్థానంలో ఉంది. విలువ పరంగా భారతదేశ మొత్తం మత్స్య ఎగుమతిలో రొయ్యలు 65% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. ఉప్పునీటి ఆక్వాకల్చర్ మరియు సెలైన్ ప్రభావిత ప్రాంతాల్లో రొయ్యల ఆక్వాకల్చర్‌కు భారతదేశం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారతదేశంలో సుమారు 1.2 మిలియన్ హెక్టార్ల ఉప్పునీటి ప్రాంతాలు ఉన్నాయి. వీటికి అదనంగా 1.24 మిలియన్ హెక్టార్ల ఉప్పు ప్రభావిత నేలలు తీర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయి. ఐసిఏఆర్-సిఐబిఏ నివేదిక ప్రకారం భారతదేశంలో దాదాపు 8.62 మిలియన్ హెక్టార్ల లోతట్టు ఉప్పు నేల అందుబాటులో ఉంది. అయితే 1.28 లక్షల హెక్టార్ల విస్తీర్ణం మాత్రమే రొయ్యలసాగు ఉంది. అదనంగా లక్ష హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వా సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సెలైన్ ప్రభావిత ప్రాంతాలు వ్యవసాయానికి అనుకూలం కాదు. అయినప్పటికీ ఈ సెలైన్ ప్రభావిత ప్రాంతాలను ఆక్వాకల్చర్ ప్రాంతాలుగా మార్చడానికి భారీ అవకాశాలు ఉన్నాయి. హర్యానా, పంజాబ్, రాజస్థాన్ మరియు యుపి రాష్ట్రాలలో సంభావ్య లోతట్టు ఉప్పు ప్రాంతాలను పరిశీలిస్తే మత్స్య శాఖ ఈ రోజు సెక్రటరీ స్థాయిలో సమీక్షకు పిలుపునిచ్చింది. శ్రీ సాగర్ మెహ్రో, మత్స్య శాఖ జాయింట్ సెక్రటరీ పై నాలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు మరియు జిల్లా ఫిషరీస్ అధికారులు, డా.జె.కె. జైనా,డిడిజి (ఫిషరీస్ సైన్స్), ఐకార్, డా. రవిశంకర్, డైరెక్టర్, ఐకార్-సిఐఎఫ్ఈ, ముంబై, చెన్నైలోని కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ కార్యదర్శి డాక్టర్ వసంత్ కృపా, డిఓఎఫ్‌కు చెందిన సీనియర్ అధికారులు మరియు ఐసిఏఆర్ నుండి శాస్త్రవేత్తలు కూడా సమావేశానికి హాజరయ్యారు.

పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్ జనవరి 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా నాయకులు గురువారం కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీచైర్‌ప ర్సన్ దావ వసంత సురేష్‌పై వస్తున్న అవిశ్వాస తీర్మానం) పూర్తి అబద్ధమని , పూర్తి పదవికాలం పాటు ఆమెనే కొనసాగుతారని జడ్పిటీసీలు కేటీఆర్ కు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీ చైర్మన్, జిల్లా పరిషత్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.

భీమవరం గోదావరి మెగా ఆక్వాఫుడ్ పార్క్‌లో రొయ్యల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తం రూపాల

న్యూఢిల్లీ, జనవరి 4: సాగర్ పరిక్రమ యాత్రఫే జ్-10 లో భాగంగా 3వ రోజు ఆంధ్రప్రదేశ్‌లోని తుందుర్రు గ్రామం భీమవరం గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్‌లోని రొయ్యల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్థక మరియు పాడి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్‌తో కలిసి కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాలా సందర్శించి పరిశీలించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లా అంతర్వేది పాలెం వద్దకు యాత్ర చేరుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన మత్స్యకారులు, మత్స్యరైతులు, మత్స్యకార మహిళా గ్రూపు ప్రతినిధులు, ఆక్వా రైతు ప్రతినిధి వంటి లబ్ధిదారులతో కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మరియు ఇతర ఉన్నతాధికారులు సంభాషించారు. చాలా మంది లబ్ధిదారులు తమ క్షేత్ర స్థాయి అనుభవాలను శ్రీ రూపాలాతో పంచుకున్నారు. వారి సమస్యలను ప్రస్తావించారు. అలాగే వారి జీవితంలో కే సి సి మరియు పీ ఎం ఎం ఎస్ వై పథకం ప్రవేశపెట్టిన అద్భుతమైన సహకారాన్ని ప్రశంసించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) మంజూరైన మత్స్యకారులు, మత్స్య రైతులు మరియు ఇతర లబ్ధిదారులకు శ్రీ రూపాలా ప్రదానం చేశారు.

సాగర్ పరిక్రమ దశ

లక్షలాది మందికి సాధికారత కలిపించిన వికసిత భారత్ సంకల్ప్ యాత్ర

న్యూఢిల్లీ, జనవరి 4: ఔట్ రీచ్ యాక్టివిటీస్ ద్వారా అవగాహన పెంచడానికి, భారత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ సంక్షేమ పథకాల సంతృప్తిని సాధించడానికి దేశవ్యాప్తంగా వికాసిత భారత్ సంకల్ప్ యాత్ర ఒక కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఈ యాత్రను నవంబర్ 15, 2023న జార్ఖండ్‌లోని ఖుంటి నుండి ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఏకకాలంలో బహుళ సమాచార, విద్య, కమ్యూనికేషన్ (ఐఈసి) వ్యాన్‌లను ప్రారంభించారు. జనవరి 25, 2024 నాటికి, యాత్ర దేశవ్యాప్తంగా 2.60 లక్షలకు పైగా గ్రామ పంచాయతీలు, 4000 పైగా పట్టణ స్థానిక సంస్థలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ యాత్ర దేశంలోని సుదూర ప్రాంతాలకు చేరుకుంది. ఈ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు దేశంలోని ప్రతి వ్యక్తికి, అత్యంత మారుమూల కూడా చేరేలా ఈ చొరవ నిర్ధారిస్తుంది.

యాత్రలో భాగంగా, పిఎం ఉజ్వల యోజన నమోదు, మై భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషన్, ఆయుష్మాన్ కార్డుల పంపిణీ వంటి వివిధ ఆన్-స్పాట్ సేవలు కూడా అందిస్తున్నారు. యాత్ర సమయంలో, గణనీయమైన సంఖ్యలో పౌరులు వివిధ ప్రభుత్వ పథకాలలో నిమగ్నమై, గణనీయమైన భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ యాత్ర అంతటా, వ్యక్తులు తమ న్యాయమైన అధికారాలను వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నారు.

యాత్ర సమయంలో, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయువై) కింద 9.47 లక్షల మందికి పైగా ప్రజలకు శుభ్రమైన వంట ఇంధనం అందుబాటులోకి వచ్చింది, అందువల్ల పొగతో నిండిన వంటశాలల నుండి కుటుంబాలకు విముక్తి లభించింది. 1.64 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డుల పంపిణీ పౌరులకు సమగ్ర ఆరోగ్య రక్షణను పొందేలా చేస్తోంది. యాత్రలో భాగంగా, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్బివై) 18.15 లక్షల కంటే ఎక్కువ మంది పౌరులకు ప్రమాద బీమాను అందించింది. 10.86 లక్షల మంది వ్యక్తులు జీవిత బీమాను అందించే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేవై) ప్రయోజనాలను పొందారు. ఈ రెండు పథకాలు భారతదేశం అంతటా ఆర్థిక చేరికను మరింతగా పెంచుతున్నాయి. అదనంగా, యాత్ర సమయంలో 6.79 లక్షల కంటే ఎక్కువ వీధి వ్యాపారులకు ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వనిధి) కింద వర్కింగ్ క్యాపిటల్ లోన్ ఇవ్వడం జరిగింది. మై భారత్ ని స్మరించుకుంటూ 27.31 లక్షల మంది యువత తమను తాము నమోదు చేసుకున్నారు, ఇది వికసిత భారత్ సంకల్ప్ యాత్ర ఫ్రేమ్‌వర్క్‌లో గణనీయమైన కొత్త మార్పును సూచిస్తుంది.

విజయ గాథ- ఊరగాయల తయారీలో ఆర్థిక సహాయం, వృత్తిపరమైన శిక్షణ

న్యూఢిల్లీ, జనవరి 4: కేవలం హయ్యర్ సెకెండరీ పాఠశాల విద్య నేపథ్యం కలిగిన 41 ఏళ్ళ యువకుడు ప్రవీణ్ ధూల్ ఎంజిఐఆర్ఐలోని బయో ప్రాసెసింగ్, హెర్బల్ డివిజన్ లో డాక్టర్ అపరాజిత వర్ధన్ మార్గదర్శకత్వంలో ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2016 మధ్య కాలంలో వివిధ రకాల ఊరగాయలు పెట్టడంలో శిక్షణ పొందాడు. అతడు వార్ధాలోని, సవాంగి మేఘెలోని మాస్టర్ కాలనీకి చెందిన వాడు. అతడు కిరాణా షాపు నడిపేవాడు. తన వ్యాపారాన్ని విస్తరించడంలో భాగంగా ఇంటివద్దే ఊరగాయాలు పెట్టి అమ్మే ప్రయత్నం చేసినప్పటికీ, అతడు బ్యాచ్ సమరూపత సమస్యలను ఎదుర్కొన్నాడు. ఈ సమస్య పరిష్కారం కోసం అతడు జిల్లా ఉద్యోగ కేంద్ర, నవార్డాను సందర్శించగా, అతడికి ఎంజిఐఆర్ఐ శిక్షణా కార్యక్రమం గురించి సమాచారం లభించింది.

ఎంజిఐఆర్ఐ లో తన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వెంటనే అతడు, రోజుకు 100 కిలలో చొప్పున వార్ధాలోని సవాంగీ మేఘెలోని మాస్టర్ కాలనీ నుంచే వివిధ రకాల ఊరగాయాలను తయారు చేయడం ప్రారంభించాడు. వివిధ రకాల ఊరగాయల నెలసరి అమ్మకాల మొత్తం 1.5 లక్షల రూపాయలు కాగా, అందులో లాభం రూ. 40-45వేలు. అతడు నలుగురు వ్యక్తులకు ఉపాధిని అందిస్తున్నాడు. ముద్రా రుణ పథకం కింద ఆర్థిక సహాయాన్ని అందుకున్నాడు. సుమేధ గృహ ఉద్యోగ్ అన్న బ్రాండ్ పేరుతో స్థానికంగాను, రాష్ట్ర స్థాయిలోనూ మార్కెటింగ్ చేస్తున్నాడు.

అతడు ఊరగాయల ఉత్పత్తిని ప్రారంభించిన తర్వాత ఉత్పత్తిలో కొన్ని సమస్యలను ఎదుర్కొనగా, ఎంజిఐఆర్ఐ బయోప్రాసెసింగ్, హెర్బల్ డివిజన్ లో మార్గదర్శనం చేస్తూ అతడి సమస్యను ఎంజిఐఆర్ఐ పరిష్కరించింది. ఊరగాయల తయారీలో బయో ప్రాసెసింగ్‌డ హెర్బల్ డివిజన్ ద్వారా అతడు సాంకేతిక మద్దతును నిత్యం తీసుకుంటున్నాడు. అతడికి భవిష్యత్‌లో కూడా దానిని అందిస్తారు.

అతడు తన వ్యాపారాన్ని చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయికి విస్తరించాలని భావిస్తున్నాడు. ప్రస్తుతం అతడు ప్రాథమికంగా ఆవకాయ, మిరపకాయ, నిమ్మకాయ, ఉసిరి, క్యారెట్‌తో చేసిన ఊరగాయలను తయారు చేస్తున్నాడు. అతడు ఇతర ఊరగాయలను ఉత్పత్తిని కూడా ప్రారంభించవచ్చు.

ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ బిడ్ రౌండ్-9 ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 4: ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ (ఒ ఎ ఎల్ పి) బిడ్ రౌండ్-8 కింద మంజూరైన 10 బ్లాకులు, స్పెషల్ సీబీఎం బిడ్ రౌండ్- ఎస్ సి బి ఎం 2022 కింద మంజూరైన 3 కోల్ బెడ్ మిథేన్ (సీబీఎం) బ్లాకులకు సంబంధించి పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ (ఎంఒపిఎన్జి) ఒప్పందాలు కుదుర్చుకుంది. పెట్రోలియం, సహజవాయువు, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి హర్దీప్ సింగ్ పూరి సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ఈ కార్యక్రమంలో పెట్రోలియం, సహజవాయువు శాఖ కార్యదర్శి పంకజ్ జైన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పల్లవి జైన్ గోవిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఒ ఎ ఎల్ పి -9 బిడ్ రౌండ్ ను కూడా ప్రారంభించారు. ఈ బిడ్ రౌండ్ లో సుమారు 1,36,596 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన 28 బ్లాకులు బిడ్డింగ్ కు సిద్ధంగా ఉన్నాయి.

ఈ సందర్భంగా శ్రీ పురి మాట్లాడుతూ, ఈ రోజు ఒ ఎ ఎల్ పి-8, ఎస్ సి బి ఎం -2022పై సంతకాలు చేయడం, ఒ ఎ ఎల్ పి -9 బిడ్ రౌండ్ ప్రారంభోత్సవం భారతదేశ ఇంధన భద్రతను నిర్ధారించడంలో కీలకమైన దశ అని అన్నారు. గతంలో 'నో-గో' ప్రాంతాలుగా పిలువబడే ఇ అండ్ పి కార్యకలాపాల కోసం ఇటీవలి కాలంలో ఒక మిలియన్ చదరపు కిలోమీటర్లకు పైగా విస్తారమైన ఆఫ్ షోర్ విస్తీర్ణం అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇండియన్ సెడిమెంటరీ బేసిన్ ఏరియాలో కేవలం 10% మాత్రమే చురుకైన అన్వేషణలో ఉందని, అయితే, ప్రభుత్వ చొరవతో మరిన్ని ప్రాంతాలు అన్వేషణలోకి వస్తాయని, రాబోయే ఒ ఎ ఎల్ పి -9, ఎక్స్ బిడ్ రౌండ్ల కింద బ్లాకుల కేటాయింపు తర్వాత 2024 సంవత్సరం చివరి నాటికి సుమారు 5,60,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతం (16%) అన్వేషణలోకి వస్తుందని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఒఎఎల్పి కింద బ్లాకులను మంజూరు చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఓఎఎల్ పీ-9 బిడ్ రౌండ్ ను ప్రారంభించడం ప్రాముఖ్యతను ఎంఓపీఎన్జీ కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్ వివరించారు. తొమ్మిదవ రౌండ్ బిడ్డింగ్ పరిమాణం చాలా పెద్దదిగా ఉంటుందని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా డీజీ డి జి హెచ్ డాక్టర్ పల్లవి జైన్ గోవిల్ మాట్లాడుతూ, ఓఏఎల్పీ-9 బిడ్ రౌండ్ కు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, ఎందుకంటే ఆఫర్ లో ఉన్న ఆఫ్ షోర్ బ్లాక్ లలో చాలా హైడ్రోకార్బన్ రిచ్ బేసిన్ ప్రాంతాల్లో ఉన్నాయని, గతంలో వివిధ ఏజెన్సీల ఆంక్షల కారణంగా ఇ అండ్ పి కార్యకలాపాలకు దూరంగా ఉన్నాయని తెలిపారు.

ఓఏఎల్పీ 8 బిడ్ రౌండ్ కింద 9 సెడిమెంటరీ బేసిన్ లలో విస్తరించి ఉన్న 34,364 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మొత్తం 10 బ్లాకులను వేలం వేయడానికి ప్రతిపాదించారు, ఇందులో 2 ఆన్ లాండ్ బ్లాక్ లు (రెండూ కేటగిరీ-1 బేసిన్లో), 4 లోతైన నీటి బ్లాక్ లు (కేటగిరీ-1లో 1 , కేటగిరీ 2/3 బేసిన్లలో 3), 2 డీప్ వాటర్ బ్లాక్స్ (కేటగిరీ 2/3 బేసిన్లలో), 2 అల్ట్రా డీప్ వాటర్ బ్లాక్లు (కేటగిరీ-1లో) ఉన్నాయి. మొత్తం 10 బ్లాకులకు 13 బిడ్లు వచ్చాయి. ఈ 10 బ్లాకులను 4 కంపెనీలకు అప్పగించారు. నిబద్ధతతో కూడిన అన్వేషణ పని కార్యక్రమం కోసం కేటాయించిన బ్లాకుల్లో పెట్టుబడులు సుమారు 233 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు.

స్పెషల్ సిబిఎం రౌండ్-2022 కింద, 5817 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 7 రాష్ట్రాల్లో విస్తరించిన మొత్తం 16 సిబిఎం బ్లాకులను బిడ్డింగ్ కోసం ఆఫర్ చేశారు. 717 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన 3 బ్లాకులకు మొత్తం 6 బిడ్లు వచ్చాయి. ఈ 3 బ్లాకులను 2 కంపెనీలకు అప్పగించారు. నిబద్ధతతో కూడిన అన్వేషణ పని కార్యక్రమం కోసం కేటాయించిన బ్లాకుల్లో పెట్టుబడులు 7.4 మిలియన్ డాలర్లుగా అంచనా వేశారు.

ఇ అండ్ పి రంగంలో ఒక ప్రధాన సంస్కరణగా, హైడ్రోకార్బన్ ఎక్స్ ప్లోరేషన్‌అండ్ లైసెన్సింగ్ పాలసీ (హెల్ప్) మార్చి 2016 లో ఆమోదించబడింది. చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఇ అండ్ పి కార్యకలాపాలను వేగవంతం చేయడానికి తన సంకల్పానికి కొనసాగింపుగా, ప్రభుత్వం ఫిబ్రవరి 2019 లో, మళ్లీ మే 2023 లో 'ఆదాయం' నుండి 'ఉత్పత్తి' గరిష్టీకరణకు మారడంపై దృష్టి సారించి అప్ స్ట్రీమ్ రంగంలో మరిన్ని విధాన సంస్కరణలను నోటిఫై చేసింది. మరింత పారదర్శకత, క్రమబద్ధీకరించిన విధానాలపై నిరంతరం దృష్టి సారించారు.

మొదటి ఏడు ఒ ఎ ఎల్ పి బిడ్ రౌండ్లలో 2,07,691 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 134 బ్లాకులను ప్రముఖ ఇ అండ్ పి కంపెనీలకు అప్పగించారు. ఇప్పుడు ఎనిమిదో రౌండ్ కింద మరో 10 బ్లాకులను కేటాయించడంతో 2,42,055 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో హెల్ప్ విధానంలో మొత్తం 144 ఎక్స్ ప్లోరేటివ్ బ్లాక్ లు మంజూరయ్యాయి.

ఆన్ షోర్ ప్రాంతాల్లో నేషనల్ సీస్మిక్ ప్రోగ్రామ్ (ఎన్ఎస్ పి), ఆఫ్ షోర్ ప్రాంతాల్లో ఇఇజెడ్ సర్వే, అండమాన్ బేసిన్ తెరవడం, ఎన్ఆర్ అప్ గ్రేడేషన్ వంటి భారతీయ సెడిమెంటరీ బేసిన్ ల మంచి నాణ్యమైన డేటాను పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. మిషన్ అన్వేషన్ ప్రాజెక్ట్ (ఎన్ ఎస్ పి శ్రీ రెండవ భాగం), కాంటినెంటల్ షెల్ఫ్ సర్వే, స్ట్రాటిగ్రాఫిక్ బావుల డ్రిల్లింగ్ , హైడ్రోకార్బన్ రిసోర్స్ రీవాల్యుయేషన్ స్టడీ వంటివి ప్రణాళికలోని ఇతర కార్యక్రమాలు. విదేశీ కంపెనీల డేటా వీక్షణ సౌలభ్యం కోసం హ్యూస్టన్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డేటా సెంటర్ ను ప్రారంభించారు.

అనేక అంతర్జాతీయ చమురు కంపెనీలు (ఐఒసీలు) (ఎక్సాన్ మొబిల్, షెల్, టోటల్ ఎనర్జీస్, ఇఎన్ఐ, చెవ్రాన్, పోస్కో, జాపెక్స్, మర్ఫీ ఆయిల్, ఇఒజి మొదలైనవి) ఈ డేటా రూమ్ / ప్రజెంటేషన్లను సందర్శించాయి. భారతీయ బేసిన్లపై ఆసక్తిని కనబరిచాయి.

ప్రముఖ అంతర్జాతీయ ప్రదేశాల్లో ఇన్వెస్టర్స్ మీట్, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడం ద్వారా ఇన్వెస్టర్ల ఔట్ రీచ్ కార్యక్రమాన్ని కూడా ముమ్మరంగా చేపట్టారు. అనేక ఐ ఒ సి లు ఎన్ డి ఆర్ ను సందర్శించాయి. విశ్లేషణ కోసం పెద్ద మొత్తంలో ఇ అండ్ పి డేటాను కొనుగోలు చేశాయి.

ఇండియన్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ ప్రొడక్షన్ (ఇ అండ్ పి) రంగంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 'ను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం గణనీయమైన చర్యలు చేపట్టింది. అన్ని అనుమతులు, క్లియరెన్స్ ల వేగవంతమైన ఆమోదం ఆన్ లైన్ వ్యవస్థల ద్వారా ఉంటాయి.

వివిధ ఒప్పంద విషయాలను పరిష్కరించడానికి వివాద పరిష్కార యంత్రాంగాన్ని ప్రముఖ విదేశీ నిపుణుల కమిటీ ద్వారా ఏర్పాటు చేశారు, ఇది అనేక పాత వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించింది.

ఇ అండ్ పి కార్యకలాపాలను దూకుడుగా వేగవంతం చేయడానికి, నిర్దేశిత కాలపరిమితికి కట్టుబడి ఉండటానికి కొనసాగింపుగా, ప్రభుత్వం ఇప్పుడు 3 జనవరి 2024 న అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ కోసం ఓఎఎల్పి బిడ్ రౌండ్-9 ను ప్రారంభించింది.

ఈ బిడ్ రౌండ్ లో సుమారు 1,36,596 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన 28 బ్లాకులు బిడ్డింగ్ కు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు కంపెనీల నుంచి వచ్చిన ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) ఆధారంగా 23 బ్లాకులను, డీజీహెచ్ ద్వారా 5 బ్లాకులను విభజించారు. ప్రస్తుత బిడ్ రౌండ్ కింద 28 బ్లాకులు 8 సెడిమెంటరీ బేసిన్లలో విస్తరించి ఉన్నాయి. వీటిలో 9 ఆన్ ల్యాండ్ బ్లాక్ లు, 8 నిస్సార నీటి బ్లాక్ లు , 11 అల్ట్రా-డీప్-వాటర్ బ్లాక్ లు ఉన్నాయి.

నోటీస్ ఇన్విటేషన్ ఆఫర్ (ఎన్ఐఒ) విడుదలతో బిడ్డర్లు నేషనల్ డేటా రిపోజిటరీ (ఎన్ డి ఆర్)లో ఉన్న డేటాను అధ్యయనం చేసి బిడ్డింగ్ కోసం బ్లాకులను ఎంచుకోవచ్చు. బిడ్డర్లు 2024 జనవరి 3 మధ్యాహ్నం 12:00 గంటల నుండి ఆన్లైన్ ఇ-బిడ్డింగ్ పోర్టల్ ద్వారా తమ బిడ్ లను సమర్పించవచ్చు. 29 ఫిబ్రవరి 2024న 12:"00 గంటల వరకు బిడ్లను సమర్పించవచ్చు.

అధిక వేతనాలపై పెన్షన్‌కు సంబంధించి వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి యజమానులకు ఐదు నెలల సమయాన్ని పొడిగించిన ఈపిఎఫ్ఓ

న్యూఢిల్లీ, జనవరి 4: అధిక వేతనాలపై పెన్షన్ కోసం ఆప్షన్ / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి ఈపిఎఫ్ఓ ద్వారా ఆన్‌లైన్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 04.11.2022 నాటి గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ ఆర్డర్‌కు అనుగుణంగా అర్హత కలిగిన పెన్షనర్లు / సభ్యుల కోసం ఈ సౌకర్యం అందించబడింది. ఈ సదుపాయం 26.02.2023న ప్రారంభించబడింది మరియు 03.05.2023 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. అయితే, ఉద్యోగుల ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకుని, దరఖాస్తులను దాఖలు చేయడానికి అర్హులైన పింఛనుదారులు/సభ్యులకు పూర్తి నాలుగు నెలల సమయాన్ని అందించడానికి కాల పరిమితిని 26.06.2023 వరకు పొడిగించారు.

అర్హులైన పింఛనుదారులు/సభ్యులు ఎదుర్కొంటున్న ఏవైనా ఇబ్బందులను తొలగించడానికి 15 రోజుల చివరి అవకాశం ఇవ్వబడింది. దీని ప్రకారం ఉద్యోగులు ఆప్షన్ / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ 11.07.2023 వరకు పొడిగించబడింది. 11.07.2023 వరకు పెన్షనర్లు / సభ్యుల నుండి ఆప్షన్ / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం 17.49 లక్షల దరఖాస్తులు అందాయి. దరఖాస్తుదారు పింఛనుదారులు/సభ్యుల వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి కాల వ్యవధిని పొడిగించాలని ఎంప్లాయర్స్ డ ఎంప్లాయర్స్ అసోసియేషన్‌ల నుండి అందిన ప్రాతినిధ్యాల దృష్ట్యా, యజమానులకు వేతన వివరాలు తదితరాలను ఆన్‌లైన్‌లో 30.09.2023 లోపు సమర్పించడానికి మరో మూడు నెలల గడువు ఇవ్వబడింది. ఈ సమయం 31.12.2023 వరకు పొడిగించబడింది ఎందుకంటే ఎంప్లాయర్స్ డ ఎంప్లాయర్స్ అసోసియేషన్‌ల నుండి అనేక ప్రాతినిధ్యాలు అందాయి, ఇందులో దరఖాస్తుదారు పెన్షనర్లు / సభ్యుల వేతన వివరాలను అప్‌లోడ్ చేయడానికి మరింత సమయాన్ని పొడిగించాలని అభ్యర్థనలు చేయబడ్డాయి.

ఎంపిక / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం 3.6 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ప్రాసెసింగ్ కోసం యజమానుల వద్ద ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.

అందువల్ల యజమానులు ఈ మిగిలిన దరఖాస్తులను ఆప్షన్ / జాయింట్ ఆప్షన్‌ల ధ్రువీకరణ కోసం ప్రాసెస్ చేయడానికి మరియు వేతన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి 2024 మే 31 వరకు యజమానులకు సమయాన్ని పొడిగించే ప్రతిపాదనను సిబిటి ఈపిఎఫ్ చైర్మన్ ఆమోదించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి 4: (నేటినిజం ప్రతినిధి): అభయహస్తం కింద అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుసూచించారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం గ్యారెంటీ హామీలన్నింటినీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుచ్తుందని అన్నారు. ఖమ్మం నగరంలో గురువారం పర్యటించిన ఆయన.. 49వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం కార్యక్రవ ంకింద ఐదు గ్యారెంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. గత నెల 28న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెల 6 వరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలు, అన్ని మున్సిపల్ వార్డుల్లో నూ నిర్ణీత తేదీల్లో కొనసాగుతుందని అన్నారు. అయితే ప్రజాపాలన గ్రామసభ రోజున దరఖాస్తు అందించలేని ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఏసీపీ హరికృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి లోక్‌సభ బరిలో ఉంటా : ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, జనవరి 4: బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజిగిరి లోక్‌సభ బరిలో ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మల్కాజిగిరి ఎంపీ గా పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలైన మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవ ర్గాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఇదే తరహాలో ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తారన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానంతో పాటు రాష్ట్రంలో అత్యధిక లోక్‌సభ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని దీమాను వ్యక్తం చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ అధిష్టానం ఎంపీ స్థానాల గెలుపుపై ఫోకస్ చేసిందన్నారు. లోక్‌సభ స్థానాల వారీగా సమీక్షలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు వెల్లడించారు. తాను పోటీ చేసే విషయమై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశం ఈ నెల 21 తెలంగాణ భవన్‌లో పార్లమెంట్‌పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో అదిష్టానం నిర్వహిస్తుందని మల్లారెడ్డి చెప్పారు.

వచ్చే ఐదేళ్లలో రూ.35,000 కోట్ల విలువైన మల్టీ మోడల్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 4: వచ్చే ఐదేళ్లలో రూ.35,000 కోట్ల రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్వీఎన్ఎల్)చేపట్టనున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి ఆర్ఈసీ లిమిటెడ్ అంగీకరించింది. . ఈ మేరకు రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. . ఆర్వీఎన్ఎల్ చేపట్టనున్న మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్ ప్రాజెక్టులు, రైల్(న్యూ)స్ట్రక్చర్ ప్రాజెక్టులు, రోడ్డు, పోర్టు, మెట్రో ప్రాజెక్టులకు ఒప్పందం ప్రకారం ఆర్ఈసీ నిధులు సమకూరుస్తుంది.

ఆర్ఈసీ సీఎండీ శ్రీ వి.కె.దేవాంగన్ సమక్షంలో ఆర్ఈసీ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ అజయ్ చౌదరి, ఆర్వీఎన్ఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ రాజేష్ ప్రసాద్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఆర్వీఎన్ఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్)శ్రీ సంజీవ్ కుమార్, ఆర్వీఎన్ఎల్ డీపీఈ శ్రీమతి అనుపమ్ బెన్,, ఆర్ఈసీ, ఆర్వీఎన్ఎల్ కు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

1969 లో స్థాపించబడిన ఆర్ఈసీ లిమిటెడ్ మహారత్న హోదా కలిగిన ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటి. విద్యుత్ రంగంలో చేపడుతున్న జనరేషన్, ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్, పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి కొత్త సాంకేతిక తో కూడిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంస్థ దీర్ఘకాలిక రుణాలు, ఇతర ఆర్థిక ఉత్పత్తులను అందిస్తుంది. ఇటీవల సంస్థ తన కార్యకలాపాలను విస్తృతం చేసి ఉక్కు, రిఫైనరీ,రోడ్లు , మెట్రో రైలు, విమానాశ్రయాలు, ఐటీ కమ్యూనికేషన్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు (విద్యా సంస్థలు, ఆసుపత్రులు), పోర్టులు,ఎలక్ట్రో-మెకానికల్ ప్రాజెక్టులకు రుణ సౌకర్యం అందిస్తోంది. ఇంతవరకు . ఆర్ఈసీ రూ.4,74,275 కోట్లకు మించి రుణాలు అందించింది. .

రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని "షెడ్యూల్ 'ఎ' నవరత్న" కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఆర్వీఎన్ఎల్ పని చేస్తోంది. భారతీయ రైల్వేల మౌలిక సదుపాయాల అవసరాలలో 30% అవసరాలను ఆర్వీఎన్ఎల్ తీరుస్తోంది.

పీపీపీ మోడల్ కింద ఆర్వీఎన్ఎల్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. ప్రధానంగా రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్న ఆర్వీఎన్ఎల్ ఇటీవల రోడ్డు, నౌకాశ్రయం, నీటిపారుదల, మెట్రో ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టింది. వీటిలో ఎక్కువ ప్రాజెక్టులు రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధితో ముడిపడి ఉన్నాయి.

మెగా నార్త్ ఇండియా స్టార్టప్ ఎక్స్ పోను ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, జనవరి 4: జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే సరిహద్దు పట్టణమైన కథువాలో 'ఎమర్జింగ్ స్టార్టప్ ట్రెండ్స్ ఇన్ నార్త్ ఇండియా' అనే థీమ్ తో నిర్వహించే మెగా స్టార్టప్ ఎక్స్ పోను కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పి ఎం ఒ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ అండ్ స్పేస్ శాఖల సహాయమంత్రి, సిఎస్ఐఆర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జితేంద్ర సింగ్, సమక్షంలో భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్ కర్ గురువారం ప్రారంభించనున్నారు.

ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ విషయం వెల్లడిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్ సుస్థిరంగా ఉండేలా ప్రభ

వాణిజ్య వేలం కింద కేటాయించిన గనుల నుంచి జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని సమీక్షించిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 4: 50 క్యాప్టివ్/ వాణిజ్య బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్న తీరును కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎం. నాగరాజు అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశం 03.01.2024 న సమీక్షించింది. బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పెంచడానికి కేటాయింపుదారులు చేస్తున్న కృషిని సవిస్తారంగా సమావేశంలో శ్రీ నాగరాజు ప్రశంసించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి మరింత కృషి చేయాలని వారికి సూచించారు. తుది దశలో ఉన్న బొగ్గు బ్లాకుల నుంచి ఉత్పత్తి ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 31 డిసెంబర్ 2023 నాటికి, 50 క్యాప్టివ్ / వాణిజ్య బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. వీటిలో 32 గనులను విద్యుత్ రంగానికి కేటాయించారు. 11 గనులను నాన్ రెగ్యులేటెడ్ రంగానికి కేటాయించారు. ఏడు గనులు బొగ్గు అమ్మకాలు సాగిస్తున్నాయి.. 2020 లో వాణిజ్య బొగ్గు గనుల వేలం ప్రారంభమయింది. ప్రారంభమైన మూడున్నరేళ్ల కాలంలో 14.87 మిలియన్ టన్నుల (ఎంటీ) క్యుములేటివ్ పీక్ రేటెడ్ కెపాసిటీ (పీఆర్సీ) కలిగిన ఆరు గనులు ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించాయి. 2023 డిసెంబర్ నెలలో క్యాప్టివ్,వాణిజ్య బొగ్గు గనుల నుండి మొత్తం 14.04 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అంతకుముందు సంవత్సరం ఇదే నెలలో 10.14 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి 38% పెరిగింది. అదే సమయంలో, క్యాప్టివ్, వాణిజ్య బొగ్గు గనుల నుంచి 13.32 మెట్రిక్ టన్నుల బొగ్గు రవాణా అయింది. 2022 డిసెంబర్ లో 9.58 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది డిసెంబర్ లో జరిగిన బొగ్గు రవాణా 39% పెరిగింది. 2023 డిసెంబర్ నెలలో సగటున రోజుకు 4.3 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగింది.

2023 ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు క్యాప్టివ్,వాణిజ్య బ్లాకుల నుంచి బొగ్గు ఉత్పత్తి, తరలింపు గణనీయమైన వృద్ధి కనబరిచాయి. 2023 ఏప్రిల్ 1 నుంచి 2023 డిసెంబర్ 31 వరకు క్యాప్టివ్ ,వాణిజ్య బొగ్గు గనుల నుండి మొత్తం బొగ్గు ఉత్పత్తి సుమారు 98 మెట్రిక్ టన్నులు కాగా, మొత్తం బొగ్గు పంపిణీ 103 మెట్రిక్ టన్నులుగా ఉంది, ఇది 2022-23 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే ఉత్పత్తి 26%, రవాణా 32% వృద్ధిని కనబరిచాయి. నాన్ రెగ్యులేటెడ్ రంగంలో బొగ్గు ఉత్పత్తి 98 శాతం , కమర్షియల్ బొగ్గు గనుల్లో 101 శాతం ఉత్పత్తి పెరిగింది.

బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సాధించిన ప్రగతిని కొనసాగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. లక్ష్యాల మేరకు ఉత్పత్తి, రవాణా జరిగేలా చూసేందుకు బోగు మంత్రిత్వ శాఖ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది. .

దేశ ఇంధన భవిష్యత్తును రక్షించడం, ఆర్థిక వృద్ధికి మరింత సహకారం అందించడం లక్ష్యంగా మంత్రిత్వ శాఖ పని చేస్తోంది.

న్యూదిల్లీలోని భారత్ మంటపంలో జరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్ ఉత్సవ్ 2024'లో పాల్గొన్న 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్'

న్యూఢిల్లీ, జనవరి 4: కేంద్ర నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖ (ఎంఎన్ఆర్ఈ) ఆధ్వర్యంలో పని చేసే మినీరత్న విభాగం-ఎ సంస్థ 'సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్' (ఎస్ఈసీఐ), న్యూదిల్లీలోని భారత్ మంటపంలో జరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్ ఉత్సవ్ 2024'లో పాల్గొంది. ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ (ఐటీపీవో), డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) సంయుక్తంగా జనవరి 3 - 10 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

ఎస్ఈసీఐ స్టాల్‌లో రోహిత్ చౌబే, మేనేజర్ (వ్యాపార అభివృద్ధి), ఎన్ ఈ సీ ఐ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ, గృహ నిర్మాణం ఉ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సూక్ష్మ, చిన్న ఉ మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, డీపీఐఐటీ చేపట్టిన కార్యక్రమాలు, ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు.'ఆత్మనిర్భర్ భారత్ ఉత్సవ్ 2024'ను, జనవరి 3న, కేంద్ర విదేశాంగ మంత్రి డా.సుబ్రహ్మణ్యం జైశంకర్, కేంద్ర వాణిజ్యం ఉ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ ప్రారంభించారు. శీమరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండిరి ఎన్ ఈ సీ ఐ వివిధ పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహం, అభివృద్ధిలో పాల్గొంటోంది. ముఖ్య ంగా, సౌర, పవన, పునరుత్పాదక శక్తి-ఆధారిత ఇంధన నిల్వ వ్యవస్థలు, విద్యుత్ వ్యాపారం, ఆర్‌డీడీ, గ్రీన్ హైడ్రోజన్, హరిత అమ్మోనియా, ఆర్ ఈ-ఆధారిత ఎలక్ట్రిక్ వాహనాలు వంటి వాటిని అభివృద్ధి చేస్తోంది.కేంద్ర నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖకు చెందిన అనేక పథకాల అమలు కోసం ఉన్న నోడల్ ఏజెన్సీల్లో ఎస్ఈసీఐ ఒకటి. దీనికి కేటగిరీ 1 విద్యుత్ వ్యాపార అనుమతి కూడా ఉంది. సౌర/పవన/హైబ్రిడ్/ఆర్‌టీసీ/బీఎస్ఈఎస్ విద్యుత్ వ్యాపారంలో ఈ కంపెనీ చురుగ్గా ఉంది.

విద్యా మంత్రిత్వ శాఖ ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది

న్యూఢిల్లీ, జనవరి 4: పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం 'ప్రేరణ - అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమం' ప్రారంభించింది, పాల్గొనే వారందరికీ అర్థవంతమైన, ప్రత్యేకమైన మరియు స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని అందించడం, తద్వారా వారిని నాయకత్వ లక్షణాలతో శక్తివంతం చేయడం.

జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి) 2020 యొక్క పునాది అయిన భారతీయ విద్యా వ్యవస్థ యొక్క సూత్రాలను మరియు విలువ-ఆధారిత విద్య యొక్క తాత్వికతను ఏకీకృతం చేయడానికి ప్రేరణ బలమైన నిబద్ధతతో నడుపబడుతోంది.

ప్రేరణ ఎచీ నుండి చీఎఎ తరగతి వరకు ఎంపిక చేయబడిన విద్యార్థుల కోసం ఒక వారం రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఇది వారసత్వం మరియు ఆవిష్కరణలను కలిసే అత్యుత్తమ తరగతి సాంకేతికతతో విద్యార్థులకు ప్రయోగాత్మకమైన మరియు స్ఫూర్తిదాయకమైన అభ్యాస కార్యక్రమం. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతి వారం ఎంపిక చేసిన 20 మంది విద్యార్థులు (10 మంది బాలురు మరియు 10 మంది బాలికలు) ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

1888లో గుజరాత్‌లో భారతదేశంలోని పురాతన నగరాలలో ఒకటైన వడ్‌నగర్ మెహసానా జిల్లాలో స్థాపించబడిన వ్యావహారిక పాఠశాల నుండి ప్రేరణ కార్యక్రమం నడుస్తుంది. భూకంపాలు మరియు ప్రకృతి వైపరీత్యాల వంటి సవాళ్లపై విజయం సాధించిన సజీవ నగరమైన వడ్‌నగర్ లోని ఈ పాఠశాల తిరుగులేని స్ఫూర్తికి నివాళిగా నిలుస్తుంది మరియు చారిత్రక కాలం నుండి మరియు ఆధునిక కాలంలో కూడా కొనసాగుతున్న పురాతన వారసత్వ ప్రదేశాలు మరియు స్మారక చిహ్నాలకు నిలయంగా ఉంది. అసాధారణ జీవితాలు తరచుగా వారి మూలాలను సాధారణ పునాదులలో కనుగొంటాయనే వాస్తవాన్ని పాఠశాల సూచిస్తుంది. భారతదేశం యొక్క ఘనమైన నాగరికత కాలాతీత విజ్ఞానంపై ఆధారపడిన, ఈ విశిష్ట చొరవ ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మన గౌరవ ప్రధాన మంత్రి యొక్క సూత్రాలు మరియు ఆదర్శాలకు అనుగుణమైన దృక్పథాన్ని కలిగి ఉంది.

ఐ ఐ టీ గాంధీ నగర్ రూపొందించిన ప్రేరణ స్కూల్ పాఠ్యాంశాలు తొమ్మిది విలువ ఆధారిత థీమ్‌లతో రూపుదిద్దుకున్నాయి: స్వాభిమానం మరియు వినయం, శౌర్యం మరియు సాహసం, పరిశ్రమ మరియు సమర్పణ కరుణ మరియు సేవ, వివిధ మరియు ఏకత, సత్యనిష్ఠ మరియు శుచిత, నవాచార్ మరియు జిజ్ఞాస, శ్రద్ధ మరియు విశ్వాసం మరియు స్వతంత్రత మరియు కర్తవ్యం ఇతివృత్తాలపై ఆధారపడిన కార్యక్రమం. ఇది యువతకు స్ఫూర్తినిస్తుంది మరియు భిన్నత్వంలో భారతదేశం యొక్క ఏకత్వం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తుంది, ''వసుధైవ కుటుంబకం" స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది మరియు నేటి యువతను వికసిత్ భారత్‌కు దీపధారి గా చేయడం ద్వారా దోహదపడుతుంది. ఈ ప్రయత్నంలో పాల్గొనేవారు ప్రతిష్టాత్మక సంస్థల మార్గదర్శకులచే మార్గనిర్దేశం చేయబడతారు.

రోజు వారీ కార్యక్రమం షెడ్యూల్‌లో యోగా, ఏకాగ్రత మరియు ధ్యానం సెషన్‌లు ఉంటాయి, తర్వాత అనుభవపూర్వక అభ్యాసం, నేపథ్య సెషన్‌లు మరియు ఆసక్తికరమైన అభ్యాస కార్యకలాపాలు ఉంటాయి. సాయంత్రం కార్యకలాపాలలో పురాతన మరియు వారసత్వ ప్రదేశాల సందర్శనలు, స్ఫూర్తిదాయకమైన చలనచిత్ర ప్రదర్శనలు, లక్ష్య జీవన సృజనాత్మక కార్యకలాపాలు, నైపుణ్య ప్రదర్శనలు మొదలైనవి సంపూర్ణ అభ్యాస విధానాన్ని నిర్ధారిస్తాయి. ఇది కాకుండా, విద్యార్థులు విభిన్న కార్యకలాపాలలో పాల్గొంటారు, స్వదేశీ విజ్ఞాన వ్యవస్థలు, నూతన అత్యాధునిక సాంకేతికతలు మరియు స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల నుండి నేర్చుకుంటారు.

ప్రతిష్టాత్మకమైన మరియు ఆకాంక్షాత్మకమైన ప్రేరణ కార్యక్రమంలో భాగం కావడానికి దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అవసరమైన వివరాలను పూరించవచ్చు. నమోదు చేసుకున్న దరఖాస్తుదారులు పోర్టల్‌లో సూచించిన విధంగా ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడతారు. దరఖాస్తుదారులు పాఠశాల/బ్లాక్ స్థాయిలో, నియమించబడిన 'ప్రేరణ ఉత్సవ్' రోజున, మన దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడానికి ఆసక్తి ఉన్న సంపూర్ణ వ్యక్తిత్వాల కోసం మూల్యాంకనం చేయడానికి ప్రేరణ యొక్క విధి విధానాల ఆధారంగా వివిధ కార్యకలాపాల ద్వారా కూడా ఎంపిక ప్రక్రియలో చేరవచ్చు. ఎంపిక చేసిన తర్వాత, 20 మంది (10 మంది బాలురు మరియు 10 మంది బాలికలు) ప్రేరణ కార్యక్రమానికి హాజరవుతారు మరియు ప్రేరణ, ఆవిష్కరణ మరియు స్వీయ-ఆవిష్కరణతో కూడిన ప్రయాణాన్ని ప్రారంభిస్తారు. కార్యక్రమం తర్వాత, పాల్గొనేవారు తమ తమ సమాజాలలోకి ప్రేరణ యొక్క తత్వాన్ని తీసుకువెళతారు, మార్పు చేసేవారుగా మారతారు మరియు ఇతరులను ప్రేరేపించడానికి సానుకూల మార్పును రేకెత్తిస్తారు.

నౌకాదళ సిబ్బంది వైస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఎవిఎస్ఎం, ఎన్ఎం

న్యూఢిల్లీ, జనవరి 4: నావికాదళ సిబ్బంది వైస్ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఎవిఎస్ఎం, ఎన్ఎం 04 జనవరి 2024న బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే దేశం కోసం మహోన్నత త్యాగం చేసిన వీరులకు జాతీయ స్మారకం వద్ద పుష్పగుచ్ఛాలను ఉంచి ఘనంగా నివాళులు ఘటించారు. ఆయన నావికాదళ సిబ్బంది వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టక ముందు వైస్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి పశ్చిమ నావికాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా సేవలందించారు.

రేవా సైనిక స్కూల్, ఖండకావస్లా నేషనల్ డిఫెన్స్ అకాడెమీ పూర్వ విద్యార్థి అయిన ఆయన భారతీయ నావికా దళంలోకి 01 జులై 1985లో నియమితులయ్యారు. కమ్యూనికేషన్ ఉ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్పెషలిస్ట్ అయిన ఆయన, నావికాదళ ఫ్రంట్ లైన్ యుద్ధ నౌకలలో సిగ్నల్ కమ్యూనికేషన్ అధికారిడ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ అధికారిగా సేవలందించి, అనంతరం గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్ ఐఎన్ ఎస్ ముంబైకి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉ ప్రిన్సిపల్ వార్‌ఫేర్ అధికారిగా పని చేశారు. భారత నావికాదళ నౌకలు వినాశ్, కిర్చ్, త్రిశూల్‌కు ఆయన నాయకత్వం వహించారు. కార్యాచరణ, సిబ్బంది నియామకాలకు సంబంధించి వెస్టర్న్ ఫ్లీట్ ఆఫ్ ముంబైకి ఫ్లీట్ ఆపరేషన్స్ అధికారిగా, నావల్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా, నెట్‌వర్క్ కేంద్రిత ఆపరేషన్ల ప్రిన్సిపల్ డైరెక్టర్‌గా, న్యూఢిల్లీలో నావికాదళ ప్రణాళిక ప్రధాన డైరెక్టర్‌గా సేవలు అందించారు. రేర్ అడ్మిరల్‌గా పదోన్నతి పొందిన తర్వాత, ఆయన అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ (పాలసీ ఉ ప్లాన్స్)గా ఎన్‌హెచ్ క్యూలోను, ఈస్టర్న్ ఫ్లీట్ కు ఫ్లాగ్ ఆఫీసర్ గా సేవలు అందించారు.

వైస్ అడ్మిరల్‌గా జూన్ 2019లో పదోన్నతి పొందిన అనంతరం, ఫ్లాగ్ ఆఫీసర్‌ను కేరళలోని ఎఝిమలలోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ నావల్ అకాడమీకి కమాండెంట్‌గా నియమితులయ్యారు. ఆయన జులై 2020 నుంచి మే 2021వరకు నావల్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్‌గా పని చేశారు. ఈ సమయంలో నావికాదళ సముద్ర కార్యకలాపాలలో వేగం పెరిగిన సమయమది. నావికాదళం ఎల్లవేళలా యుద్ధానికి సిద్ధంగా, విశ్వసనీయంగా, సమ్మిళిత, భవిష్యత్‌లో కూడా అబేధ్యంగా ఉంటూ అన్నిరకాలుగా కోవిడ్ మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో కూడా సంక్లిష్ట భద్రతా సవాళ్ళను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం, జూన్ 21 నుంచి ఫిబ్రవరి 23 వరకు ఫ్లాగ్ ఆఫీసర్ సిబ్బందికి అధిపతిగా సేవలు అందించారు.

అడ్మిరల్ వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ నుంచి గ్రాడ్యుయేట్ పట్టాను పొందారు. అక్కడే ఆయనకు తిమ్మయ్య పతకాన్ని కూడా ప్రదానం చేశారు. ఆయన రోడే ఐలెండ్స్‌లోని న్యూపోర్ట్‌లో యుఎస్ నావల్ వార్ కాలేజీలో నావల్ హయ్యర్ కమాండ్ కోర్స్‌ను, నావల్ కమాండ్ కాలేజ్ 2007-08లో హాజరయ్యారు. ఆయన అక్కడ ప్రతిష్ఠాత్మక రాబర్ట్ ఇ బేట్‌మాన్ అంతర్జాతీయ ఫ్రైజ్‌ను గెలుచుకున్నారు.

వైస్ అడ్మిరల్ త్రిపాఠి విధుల పట్ల ప్రదర్శించిన అంకిత భావానికి అతి విశిష్ట సేవా పతకాన్ని, నవసేనా పతకాన్ని పొందారు. ఆయన మంచి క్రీడాకారుడు కావడమే కాదు టెన్నిస్, బాడ్మింటన్, క్రికెట్ వంటి క్రీడలను తిలకించి ఆనందిస్తుంటారు. ఫ్లాగ్ ఆఫీసర్ అంతర్జాతీయ సంబంధాలు, సైనిక చరిత్ర, నాయకత్వ కళ ఉ శాస్త్రంపట్ల ఆసక్తి కలిగిన విద్యార్థి. ఆయన కళాకారిణి అయిన శ్రీమతి శశి త్రిపాఠిని వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఒక కుమారుడు, అతడు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అతడు విధాన నిర్ణయ రంగంలో పని చేసే తాన్యాను వివాహం చేసుకున్నాడు.

కల్యాణ లక్ష్మి కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఎప్పుడిస్తారు?

రంగారెడ్డి, జనవరి 4: నాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల వల్ల ఎన్నో నిరుపేద కుటుంబాలు లబ్ధి పొందాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు భారం కావొద్దనే కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. దేశంలో ఇలాంటి పథకాలు మరెక్కడా లేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చే ప్రక్రియ తొందరగా ప్రారంభించాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

అజాక్స్ ఇంజనీరింగ్ భారతదేశం మరియు ప్రపంచం కోసం నిర్మాణ పరిష్కారాలను విప్లవాత్మకంగా మార్చే 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీని ఆవిష్కరించింది

హైదరాబాద్, జనవరి 4: కాంక్రీట్ పరికరాల తయారీలో భారతదేశపు అగ్రగామి సంస్థ అయిన అజాక్స్ ఇంజినీరింగ్ తన స్వంత 3ఆ కాంక్రీట్ ప్రింటింగ్ మెషీన్ను ప్రారంభించడం ద్వారా 3ఆ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఈరోజు, 3 రోజుల్లో 350 చదరపు మీటర్ల ఇంటిని నిర్మించడం ద్వారా సాంకేతిక తను ప్రదర్శించింది. సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు సాధారణంగా ఇలాంటి ఇంటిని నిర్మించడానికి నెలల తరబడి డిమాండ్ చేస్తున్నప్పుడు, ంఏంచీ 3డి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ వేగవంతమైన, ఖర్చుతో కూడుకున్న మరియు పర్యావరణపరంగా స్థిరమైన ప్రత్యామ్నాయా లను అందించడం ద్వారా త్వరిత గతిన వేగంతో నిర్మాణాన్ని అందిస్తుంది. AJAX 3D3 కాంక్రీట్ ప్రింటర్ పెద్ద సంఖ్యలో ఇళ్లతో కూడిన ప్రాజెక్ట్ వంటి భారీ-స్థాయి అప్లికేషన్లలో రాణించగలదు, ఇక్కడ డిఫరెన్సియేటర్ వేగంతో ఉంటుంది. ఈ రోజు ఆవిష్కరిం చబడిన ఇల్లు, ప్రభుత్వం తన సరసమైన గృహ లక్ష్యాలను చేరుకోవడానికి సామూహిక గృహ పరిష్కారాలకు వేదికను నిర్దేశిస్తుంది.

అయితే, AJAX 3D3 కాంక్రీట్ ప్రింటర్ కేవలం గృహాలకే పరిమితం కాలేదు, దాని సామర్థ్యాలు విల్లాలు, పోస్టాఫీసులు, అగ్నిమాపక కేంద్రాలు, విండ్ టర్బైన్ల కోసం స్థావరాలు మరియు శిల్పాలు వంటి విస్తృత శ్రేణి నిర్మాణాలను రూపొందించడానికి విస్తరించాయి - అపరిమిత శ్రేణి అవకాశాలను అందిస్తోంది. ఈ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా అనుకూలమైనది మరియు 3ఆ ముద్రిత నిర్మాణాలు విస్తృతంగా ఉన్న భవిష్య అవకాశాలను చూస్తున్నాము.

ఈ సందర్భంగా AJAX ఇంజ నీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ శుభబ్రత సాహా మాట్లాడుతూ, ''AJAX ఇంజినీరింగ్లో స్వావలంబన మరియు ఆవిష్కరణలు మా వ్యాపారానికి ప్రాథమికమైనవి. ంఏంచీ భారతదేశ ంలో గత 3 దశాబ్దాలకు పైగా "ప్రపంచ స్థాయిని నిర్మిస్తోంది". మా 3డి ప్రింటింగ్ టెక్నాలజీని ప్రారంభిం చడం భారతదేశంలో ఆవిష్కరణ, స్థిరత్వం మరియు ప్రపంచ స్థాయి సాంకేతికత మరియు పరికరాలను రూపొందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. నిర్మాణ పరంగా 3డి కాంక్రీట్ ప్రింటర్ అందించే అవ కాశాలతో మేము సంతోషిస్తున్నాము. పరివర్తనాత్మక భవిష్యత్తును రూపొందించడం కోసం "స్కేల్ ఎట్ స్పీడ్" సాధించే లక్ష్యానికి దిశగా పని చేస్తున్నాము." అని అన్నారు

బ్రేక్స్ ఇండియా 'రెవియా' బ్రాండ్లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల

హైదరాబాద్, జనవరి 4: ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరుపొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీఎస్ఎఫ్ సమూహంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. భద్రత, నాణ్యత కోసం ప్రపంచ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో ఇప్పుడు లూబ్రికెంట్స్ స్పేస్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని విస్తారమైన పంపిణీ నెట్‌వర్క్‌ను పెట్టుబడిగా పెడుతోందన్నారు. బ్రేక్స్ ఇండియా ఈ ఏడాది ఏప్రిల్‌లో రెవియా బ్రాండ్ పేరుతో ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తి సమూహంతో లూబ్రికెంట్ల రంగంలోకి ప్రవేశించిందని తెలిపారు.

బ్రేక్స్ ఇండియాలో నాణ్యత, భద్రతపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు. ఇది మా కస్టమర్‌లకు ఎంతగానో స్ఫూర్తినిస్తుందన్నారు. మా బ్రాండ్‌ను పెంచుకోవడంలో భాగంగా ఇప్పుడు గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్‌ను పరిచయం చేస్తున్నామని తెలిపారు. ప్యాసింజర్ కార్లు, వాణిజ్య వాహనాల కస్టమర్లకు అందుబాటులో ఉంటుందన్నారు. మొదటి దశలో రెండు గ్రేడ్‌లు 80డబ్ల్యు90, 85డబ్ల్యు140 ప్రవేశపెడతున్నామని పేర్కొన్నారు. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోవడానికి, గరిష్ట రక్షణను అందించడానికి రూపొందించబడ్డాయన్నారు. 85డబ్ల్యు140 సరికొత్త ఏపీఐ జీఎల్ 5 స్పెసిఫికేషన్‌లకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు.

9వ డివిజన్లో గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ.

కరీంనగర్, జనవరి 4: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్లో అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు , స్థానిక దేవాలయాల కమిటీల ప్రతినిధులు, బిజెపి నాయకులు, యూత్ సభ్యులు, డివిజన్ ప్రజల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతల తో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. జైశ్రీరామ్ నామస్మరణతో , మంగళ వాయిద్యాలతో ప్రతి ఇంటింటి వెళ్లి అక్షింతలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల హిందువుల కల అయోధ్య రామయ్య మందిరము ఈనెల22న ప్రారంభం అవడం శుభ పరిణామం అన్నారు. దేశంలోని ప్రతి ఒక్క హిందువు ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడం అదృష్టం అన్నారు. నేడు అయోధ్య రామయ్య అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీచేసి ప్రజలందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ పనిచేయడం గొప్ప విషయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలోమాసం గణేష్ ,రాజేందర్ నాయక్ ,కిరణ్ ,దిలీప్, కమలాకర్ సుధాకర్ ,సదానందం ,వరాల మైసమ్మ బజన బృందం తదితరులు పాల్గొన్నారు

కొత్త హెయిర్ ఆయిల్ "సంపూర్ణ" ను విడుదల చేసిన పారాచూట్ అడ్వాన్స్ డ్

హైదరాబాద్, జనవరి 4: మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూరిష్‌మెంట్ బ్రాండ్ అయిన పారాచూట్ అడ్వాన్స్‌డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ - పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ హెయిర్ ఆయిల్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ కోకోనట్ హె యిర్ ఆయిల్ వినియోగదారుల కు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కారాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలు - ఉసిరి, మందార, అలోవెరా, మెంతి ఉ కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది, ఇది మీ శిరోజాలకు ''అదనపు సంరక్షణ''ని అందిస్తుంది.మారికో లిమిటె